పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)    మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01  సంచిక : 104  CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)  గురువారం 16-7-2026  పేజీలు 12  వెల 5/-

### రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని నమ్మే వ్యక్తిని

# అందుకే విద్యా శాఖను నా వద్దే పెట్టుకున్నా

**ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యా బోధన**

**చదువులో రాణించలేని విద్యార్థులు క్రీడల్లో పోటీ పడాలి - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 15**

బుధవారంవనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో రూ.1.77 కోట్ల (సీ ఎస్ ఆర్ నిధులతో)వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డితో కలిసి పాఠశాలతో పాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 1.45 కోట్ల వ్యయంతో, 4,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కురుమూర్తి రాయ లిఫ్ట్ ఇరిగేషన్, రూ.92 లక్షల వ్యయంతో 3,100 ఎకరాలకు సాగునీరు అందించే నెల్విడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ పనులకు శంకుస్థాపన చేశారు. దాంతో పాటుగా రూ.1.94 కోట్ల వ్యయంతో 4,200 ఎకరాలకు సాగునీరు అందించే సరళ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం పాఠశాల తరగతి గదిని సందర్శించిన ముఖ్యమంత్రి విద్యార్థులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఇందు, ఏంజెల్ అనే విద్యార్థినులు ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి విద్యా శాఖపై ముఖ్యమంత్రికి ఉన్న అభిమానం, ప్రత్యేక దృష్టి పై ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ చదువే జీవితంలో వెలుగులు నింపుతుంది, చదువే పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. పది సంవత్సరాలు ప్రభుత్వ పాఠశాలలను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఎన్నో కష్టాలను ఎదుర్కొని కొందరు విద్యకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని నమ్మే వ్యక్తిగా, 2023 డిసెంబర్ 7న అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే విద్యా శాఖను తన వద్ద పెట్టుకున్నట్లు చెప్పారు. మలిదశ ఉద్యమంలో ఆనాడు శ్రీకాంతాచారి సహా ఎంతోమంది విద్యార్థులు తెలంగాణ నినాదాన్ని ఎలుగెత్తి, తమ జీవితాలను త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి కృషి చేశారు. ఆ త్యాగాలు చేసిన వారు తెలంగాణ బంగారు భవిష్యత్తును కోరుకున్నారు. కానీ గత పాలకులు వాటన్నిటిని నిర్లక్ష్యం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ 100 సంవత్సరాల వేడుకలను నిర్లక్ష్యం చేశారు. మేము వచ్చిన తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ శత ఉత్సవాలను ఘనంగా నిర్వహించాము. నిర్లక్ష్యం తప్ప గత పాలనలో ఏమీ కనిపించలేదని తెలిపారు. ప్రజలను వ్యసనాలకు బానిసల్ని చేశారు అని విమర్శించారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల విద్యార్థులు చదువుకుంటే అదే 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇంత తేడా ఎందుకు ఉంది? ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో నైపుణ్యం, అనుభవజ్ఞులైన వారు ఉన్నారని తెలిపారు. గత పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకనే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు లో జాయిన్ చేయడానికి ముందడుగు వేశారని తెలిపారు. కొత్తకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాల కూడా అందుకు నిదర్శనమని, గతంలో నిర్లక్ష్యానికి గురైనందువల్లే ఇక్కడి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు వెళ్లాల్సి వచ్చిందని, ఆ కష్టాల్ని చూసిన స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చి బాలికల కోసం నూతన భవనాన్ని నిర్మించి తన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. ఇప్పుడిప్పుడే విద్యాశాఖలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి లిటిగేషన్లు లేకుండావ్ బదిలీలు కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో వనపర్తి ఎమ్మెల్యేగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పోటీ చేసినప్పుడు ఆయన కోసం తాను గోడలపై రాసీ ప్రచారం చేసినట్లు గుర్తు చేసుకున్నారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కొత్తకోట జెడ్పి బాలికల పాఠశాలను చూసినప్పుడు కేవలం రెండు రూములతో ఉండేదని, అప్పుడు విద్యార్థుల కష్టాలు చూసి నేను నూతన భవనాన్ని కట్టిస్తానని మాటిచ్చానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గా నూతన భవనాన్ని నిర్మించి ఈరోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యాశాఖ పై 32 సార్లు సమీక్ష నిర్వహించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలలకు ఉచిత కరెంటు, విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో వసతులు, మధ్యాహ్న భోజన పథకం, మెస్ చార్జీలు పెంపు వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమల్లోకి తేనున్నట్లు తెలియజేశారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని, దాని పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో బ్రహ్మోస్ క్షిపని తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. కొత్తకోట పట్టణానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చాలని కోరారు. ఉర్దూ మాధ్యమా పాఠశాలను, నియోజకవర్గానికి రెండు సబ్ రిజిస్టర్ కార్యాలయాలను, మూసాపేట సమీపంలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ, వెనకబడిన కులాల హాస్టల్స్ తోపాటు, అగ్నిమాపక కేంద్రాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసినం దుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఇతర కార్పొరేషన్ల చైర్మన్లు సరితా తిరుపతయ్య, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, పాల్గొన్నారు.

# జగన్ రైతుద్రోహి..

## సీఎంగా ఉన్న ఐదేళ్లూ ప్రాజెక్టులు గాలికి

- గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయి
- ప్రాజెక్టు గేట్లకు గ్రీజు కూడా పూయలేదు
- మరమ్మతులకు ఒక్క పైసా ఇవ్వలేదు
- పట్టిసీమను ఒట్టిసీమ అని విమర్శించారు
- ఈ ప్రాజెక్టు లేకుంటే నేడు పరిస్థితి ఏంటి?
- మూడేళ్లలో 36 ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలపై షెడ్యూల్
- అమరావతికి జగన్ అడ్డుపడుతున్నారు
- భూములివ్వకుండా రైతులను రెచ్చగొడుతున్నారు
- 15 నాటికి సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తి: సీఎం
- పవిత్ర సంగమం వద్ద చంద్రబాబు జలహారతి



**విజయవాడ, జూలై 15, మీడియా టుడే**

రైతులకు జగన్ ద్రోహం చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల మరమ్మతులకు పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఐదేళ్లలో ప్రాజెక్టు గేట్లకు కనీసం గ్రీజు పూసేందుకు నయా పైసా కూడా విదిలించలేదని, గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తుంటే ఒట్టిసీమ అంటూ జగన్ ఎగతాళి చేశారని, ఇప్పుడు రాష్ట్రానికి ఈ పథకం జీవనాధారమైందని అన్నారు. కృష్ణా-గోదావరి నదులను కలుపుతోందని, రైతులకు సాగు నీరందిస్తోందని వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్‌టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమం వద్ద సీఎం చంద్రబాబు వేద పండితుల సమక్షంలో జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత ఇంజనీర్ కేఎల్‌రావు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కేఎల్‌రా వు కుమారుడు కేఎల్ విజయరావు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ తదితరులు హాజరయ్యారు. చంద్రబాబు మాట్లాడుతూ.. వాగులు, వంకలు, నీటి ఊటలు అడుగంటిపోయాయన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు కృష్ణా నది నుంచి నీటి ప్రవాహం తగ్గిందన్నారు. పంట సీజన్ మారిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితి నుంచి రైతులను రక్షించాలనే పట్టిసీమ ప్రాజెక్టు చేపట్టామన్నారు. రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారకుండా చర్యలు చేపట్టామ ని వివరించారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత బస్సులోనే బస చేసి కృష్ణా డెల్టాకు న్యాయం చేసేలా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామన్నారు. 'గోదావరి నీళు అరుణ వర్ణంలో ఉంటాయి. కృష్ణవేణి నీలం రంగులో ఉంటుంది. ఈ రెండు కలిస్తే బంగారం రంగు వస్తుంది. గోదావరి నీళ్లు కృష్ణవేణి లో కలిశాక కృష్ణా డెల్టా బంగారమే అయింది. పట్టిసీమ పంపులకు పదేళ్లలో రూ.120 కోట్లు ఖర్చయిం ది. విద్యుత్ బిల్లు రూ.100 కోట్లు, ఇతర ఖర్చులు రూ.20 కోట్లు అయ్యాయి. 13 లక్షల ఎకరాల స్థిరీకర ణ జరిగింది' సీఎం చంద్రబాబు అన్నారు. నాడు పట్టిసీమను జగన్ అవహేళన చేశారని, ఇప్పుడు ఈ ప్రాజెక్టు లేకపోతే రైతులు ఏమయ్యేవారని ప్రశ్నించా రు. 2017-2025 వరకూ పట్టిసీమ ద్వారా 450 టీఎంసీల నీటిని తరలించారని చెప్పారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని రూ.1300 కోట్లతోనే నిర్మించామ న్నారు. 2014-19 మధ్య కాలంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.60,000 కోట్లను ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్‌కు కొత్త గేట్ల ను అమర్చామని చెప్పారు. 2014-19 మధ్య కాలం లో పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తి చే స్తే.. 2019-24 మధ్య జగన్ కనీసం 2 శాతం కూడా చేయలేదన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.2250 కోట్లు ఇచ్చామని తెలిపారు. 2027 నాటికి పోలవరం తొలిదశ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేసి జీవనాడిగా మారుస్తామన్నారు. ప్రాధాన్య క్రమంలో మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు పారించి ఈ ఏడాది ఆగస్టు 14న అనకాపల్లి వద్ద గోదావరి జలాలను విడుదల చేస్తామని ప్రకటించా రు. వెలిగొండను పూర్తి చేసి ఈ ఏడాది సెప్టెంబరు 1న జాతికి అంకితమిస్తామన్నారు. వైసీపీ పాలనలో ఈ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. ఇక్కడ టన్నెళ్లలో మిషన్ ఇరుక్కుపోయింద న్న విషయాన్ని ప్రజలకు చెప్పకుండా మోసం చేశారని ఆరోపించారు. ఇవన్నీ దాచిపెట్టి పనులు పూర్తయ్యాయని శిలాఫలకం పెట్టి ప్రారంభోత్సవం చేశారని, ఈ మోసానికి చిహ్నంగా ఉన్న శిలాఫలానికి ఒక మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు.

### నేడు దేశవ్యాప్తంగా

# సామూహిక నిరాహారదీక్ష

**వాంగ్‌చుక్‌కు సంఘీభావంగా సీజేపీ నేత అభిజీత్ దీప్కే పిలుపు**



**న్యూఢిల్లీ, జూలై 15: మీడియా టుడే**

నీట్-2026 పరీక్షల్లో అవకతవలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష బుధవారం 18వ రోజుకు చేరింది. ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్నా, కేంద్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుండడంపై కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మండిపడ్డార్ను. వాంగ్‌చుక్ ఉద్యమానికి సంఘీభావంగా గురువారం(16న) దేశవ్యాప్తంగా నిర్వహించే సామూహిక నిరాహార దీక్షలో పాలుపంచుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఉద్యమానికి మద్దతు తెలిపే ప్రతి ఒక్కరూ తమ ప్రొఫైల్ ఫొటో మార్చుకోవాలని కోరారు. వాంగ్‌చుక్ ఇప్పటికే 8.9 కిలోల బరువు తగ్గారు. వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తుండడంతో, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని, ఆయనతో చర్చించే దిశగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం(పిల్) దాఖలైంది. దీనిపై చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజాస్ కరియాతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణకు చేపట్టగా.. ప్రభుత్వం తరఫున ఎవరూ హాజరుకాకపోవడంతో గురువారానికి వాయిదా వేశారు. పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష విరమించాలని కాంగ్రెస్ నేత శశిథరూర్ కోరారు. ఆయనకు సంఘీభావం తెలియజేస్తూ లేఖ రాశారు. "శ్రీ సోనమ్ వాంగ్‌చుక్ జీ.. దీక్ష విరమించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను. జాతి అంతరాత్మను మేల్కొలిపారు. నిరాహార దీక్ష అసలు ఉద్దేశ్యం కూడా అదే. ఈ దేశానికి మీ గళం సుదీర్ఘకాలం పాటు అవసరం"అని లేఖలో శశిథరూర్ పేర్కొన్నారు. విద్యారంగంలో సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న ప్రయోగాల స్ఫూర్తితో రూపొందించిన 2009 నాటి సినిమా 'త్రీ ఇడియట్స్'లో చతుర్ రామలింగం పాత్రను పోషించిన భారతీయ అమెరికన్ నటుడు ఓమి వైద్య.. వాంగ్‌చుక్ ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు ప్రకటించారు. వాంగ్‌చుక్ వంటి గొప్ప వ్యక్తి మరణించకూడదంటూ ఉద్వేగపూరితంగా ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. 'త్రీ ఇడియట్స్‌లో అమీర్‌ఖాన్ పోషించిన ఫున్‌సుక్ వాంగ్డూ పాత్ర వాంగ్‌చుక్ స్ఫూర్తితో రూపొందినదే. ఆయన ఆమరణ దీక్షలో ఉన్నారు. దీని గురించి మీకు తెలుసో లేదో నాకు తెలియదు. భారతదేశంలో విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాల మీద వాంగ్‌చుక్ దీక్ష చేస్తున్నారు. అది చాలా ముఖ్యమైన విషయం. మీరు వాంగ్‌చుక్‌తో అంగీకరించినా అంగీకరించ కపోయినా.. ఆయన మరణించవద్దని నేను కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు.

### సంక్షోభాల వేళా రైతుల

# సంక్షేమానికి పెద్దపీట

**యూరియా సబ్సిడీ పథకం కొనసాగింపు మోదీ**

**సర్కారు అంకితభావానికి నిదర్శనం**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**




**న్యూఢిల్లీ, జూలై 15: మీడియా టుడే**

మోదీ ప్రభుత్వం రైతుల సంక్షేమంపై మరోసారి తన అంకితభావాన్ని చాటుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. యూరియా సబ్సిడీ పథకాన్ని రూ.1,51,709 కోట్లతో కొనసాగించాలన్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ సహా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కోవిడ్ సమయం లో, తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రస్తుతం కొనసాగు తున్న పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచవ్యాప్తంగా ఎరువులు, సహజవాయువు ధరలు భారీగా పెరిగినా మన దేశంలో రైతులపై ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుందన్నారు. 45 కిలోల యూరియా బస్తాపై రూ.1680 సబ్సిడీ ఇస్తోందని చెప్పారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, కొత్త ప్లాంట్ల ప్రారంభంతో దేశీయంగా యూరియా ఉత్పత్తి 2014-15లో సుమారు 225 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2024-25 నాటికి 306.67 లక్షల టన్నులకు పెరిగిందని తెలిపారు. రామగుండం ఎరువుల కార్మాగారాన్ని రూ.6,400 కోట్లతో పునరుద్ధరించామని, దీని లాభం నేరుగా తెలంగాణకు లభిస్తోందని తెలిపారు. గత 12 ఏళ్లలో కేంద్రం తెలంగాణ రైతులకు యూరియాపై రూ.86,729 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. మోదీ సర్కారు నిర్ణయాలతో 2 ఎకరాలున్న రైతుకు ఏడాదికి యూరియా సబ్సిడీతోనే రూ.25,360 లబ్ధి చేకూరుతోందని తెలిపారు. కాగా, ప్రపంచ మైనింగ్ శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కిషన్‌రెడ్డి చెప్పారు.

### తెలంగాణలో

# 'సర్' గడువు పొడిగింపు

**హైదరాబాద్, జులై 15: మీడియా టుడే**



తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) పొడిగించింది. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం బుధవారం సవరించింది. దీంతో దీూాల ఇంటింటి సర్వేకు ఆగస్టు 3 వరకు గడువు పొడిగించినట్లు అయింది. ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనుంది. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనుంది. అక్టోబర్ 8వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కారించనుంది. అక్టోబర్ 12న తుది ఓటరు జాబితాను ప్రచురించనుంది. సర్ గడువును పొడిగించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. దీంతో సర్ షెడ్యూల్‌ను సీఈసీ సవరించింది. దీనిని అధికారులతోపాటు రాజకీయ పార్టీలకు తెలియజేయాలని జారీ చేసిన ఆదేశాల్లో సీఈసీ స్పష్టం చేసింది.

# 50 నామినేటెడ్ పోస్టుల భర్తీ..

**మహేశ్ గౌడ్ కీలక ప్రకటన**




**హైదరాబాద్, జులై 15: మీడియా టుడే**

ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పనితీరు బాగుందని మహేశ్ గౌడ్ కితాబిచ్చారు.

# అటకెక్కిన ఆటలు - చిన్నారుల భవిష్యత్తు ఇబ్బందుల్లో

**- అనూరాధ రావు అధ్యక్షురాలు బాలల హక్కుల సంఘం**

**భారత దేశంలో దాదాపు 23% పైగా ప్రభుత్వ పాఠశాలలకు ఆట స్థలాలు లేవు**

**ప్రైవేటు పాఠశాలల పరిస్థితి చూస్తే 50%**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 15:** ఒకప్పుడు ప్రతి వీధిలో, ప్రతి పాఠశాలల్లోని మైదానంలో కబడ్డీ, ఖోఖో, దాగుడు మూతలు, తొక్కుడుబిళ్ల, క్రికెట్ లాంటివి ఆడుతుండె వారు.. రాను రాను ఈ విషయం కథలుగా చెప్పుకోవాల్సిన దుస్థితితో ఉన్నాం...నేడు మైదానాలు ఖాళీగా ఉన్నాయి, పిల్లల చేతిలో బంతి, బ్యాటు ఏవి లేవు, వీరి చేతుల్లో మొబైల్ మాత్రమే ఉంది. మార్కులకు ఇచ్చే ప్రాధాన్యం ఆటలకు లేదు,ఆటల సమయం అంటే వృధా అనే ఫీలింగ్ ఉన్నారు అటు తల్లిదండ్రులు, ఇటు పాఠశాలలు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం - 5-17 సంవత్సరాల పిల్లలు ప్రతి రోజు కనీసం 60 నిమిషాలు శారీరక శ్రమ చేయాలి. కాని నేటి పిల్లలు ఉదయం నుండి సాయంత్రం వరకు క్లాసులు, ట్యూషన్లు, హోం వర్కులు, కాస్త సమయం దొరిగితే మొబైల్లో బాగా బిజిగా గడిపేస్తున్నారు. ఫలితం పిల్లల్లో ఊబకాయం, కంటి సమస్యలు, బత్తికి గురికావడం ,మానసిక సమస్యలు,ఏకాగ్రత లోపం, చదువుపై శ్రద్ధ తగ్గడం,మధుమేహ ప్రమాదం పొంచి ఉంది అని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఆటలు కేవలం వినోదం కోసం కాదు. ఆటలు క్రమ శిక్షణను నేర్పిస్తాయి. జట్టుగా ఆడడం వల్ల స్నేహం మరియు ఏ సమస్య అయిన సమిస్టిగా ఎదుర్కోవచ్చు అని నేర్పుతుంది. ఓటమిని అంగీకరించి, మళ్లీ గెలుపు కోసం ప్రయత్నం చేయడం నేర్పుతాయి.మన దేశం అత్యంత అధిక జనాభ కలిగిన దేశం కాని ప్రపంచ దేశాల వేదికలపై భారతదేశ పతాకం ఎగరాలంటే కచ్చితంగా పిల్లలకు క్రీడలు అవసరం.2024 ఒలింపిక్స్ లో మనదేశానికి 6 పతకాలు వచ్చాయి, 1 రజతం, 5 కాంస్యం సాధించాయి. అంటే ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం అవుతుంది.భారత దేశంలో దాదాపు 23% పైగా పాఠశాలలకు ఆట స్థలాలు లేవు,అవి ప్రభుత్వ పాఠశాలలు.ఇంక ప్రైవేటు పాఠశాలల పరిస్థితి చూస్తే 50% .చిన్న అపార్ట్మెంట్లలో, ఇరుకైన భవనాల్లో పాఠశాలలు నడుస్తున్నాయి. అనుమతులు తీసుకునే సమయంలో తప్పుడు సమాచారంతో సంప్రదించడం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం. కోర్టు ఆదేశాలు ఉన్న, ఆ ఆదేశాలను అమలు చేయకపోవడం.ఇక తెలంగాణలో ఆట స్థలం లేని ప్రభుత్వ పాఠశాలలు 7967 ఉన్నాయి. 2273 పాఠశాలల్లో కరెంటు కనెక్షన్ కూడ లేదు అని రాజ్యసభలో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.ఇకనైన ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు ఆట స్థలం ఉండేవింధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. విద్య తో పాటు సమాన ప్రాధాన్యత క్రీడలకు ఇవ్వాలి. స్పోర్ట్స్ స్కూల్స్ ప్రతి జిల్లాలో ఏర్పాటుచేయాలి, టైం టెబుల్ లో కచ్చితంగా ప్రతి రోజు ఆటల కోసం ఒక గంట సమయం కేటాయించాలి.కోర్టు ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పాఠశాలల అనుమతులు జారి చేసే సమయంలో అధికారులు తనిఖీలు నిర్వహించి, ఆటస్థలం ఉంటేనే ఇవ్వాలి. మీ పిల్లలను పాఠశాలలో చేర్పించే సమయంలో ఆట స్థలం ఉంటేనే జాయిన్ చేయండి.పిల్లల ఆరోగ్యమే మహాభాగ్యం.భారత దేశ పతాకం ప్రపంచ దేశాల వేదికల పై ఎగరాలంటే క్రీడాకారుల అవసరం ఎంతో ఉంది.

## సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్షకు విద్యావ్యవస్థలో పారదర్శకత కోసం

# జరుగుతున్న పోరాటానికి మానవ హక్కుల వేదిక (HRF) మద్దతు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 15:** న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జూన్ 28, 2026 నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్న పట్ల హ్యూమన్ రైట్స్ ఫోరమ్ (ఎ=ఖీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.చీజుబు-ఖ+ 2026 పరీక్షా విధానంలో జరిగిన అక్రమాలపై విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా, గత 17 రోజులుగా శ్రీ వాంగ్‌చుక్ దీక్ష చేస్తున్నారు. పరీక్షల నిర్వహణలో వ్యవస్థాగత వైఫల్యాల వల్ల తమ భవిష్యత్తును కోల్పోతున్న విద్యార్థులకు న్యాయం జరగాలని, అలాగే ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరగాలని కోరుతున్న నిరసనకారులకు ఎ=ఖీ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది.జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల విశ్వసనీయత పదేపదే దెబ్బతినడం, మన విద్యాపాలనలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతోంది. ఇది దేశంలోని యువతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. శాంతియుత నిరసనకారుల ఆరోగ్యం క్లిష్ట పరిస్థితికి చేరుకునే వరకు వేచి చూడకుండా, వారితో వెంటనే చర్చలు జరపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నిరసనకారుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని, బాధితులైన కుటుంబాలకు న్యాయం చేయాలని మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ)లో నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము. నిరసన తెలపడం మరియు అసమ్మతిని వ్యక్తం చేయడం మన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు, అలాగే తప్పు జరిగినప్పుడు సర్దుకోవడం ప్రభుత్వం బాధ్యత.. జీవన్ కుమార్,మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు తిరుపతయ్య,మానవ హక్కుల వేదిక - తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శివీ. సురేష్ బాబు,మానవ హక్కుల వేదిక - హైదరాబాద్ యూనిట్ అధ్యక్షులు

# సహకార వ్యవస్థ బలోపేతం కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

**-సహకార సంఘ నూతన భవనం ప్రారంభోత్సవంలో కవ్వంపల్లి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 15 :** రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థ బలోపేతానికి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన భవనం ద్వారా రైతులకు ఒకే చోట రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం భవనంలోని కార్యాలయ గదులను పరిశీలించి, అధికారులు రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి అక్కరవేణి పోచయ్యముదిరాజ్ తదితరులతోపాటు సహకార సంఘ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీరాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట ఖజానా ఖాళీ అయ్యిందని, ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటకీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండ నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల తనిఖీబెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. వంట గది శుభ్రత, వంటల్లో శుచి గురించి వంటవాళ్లను అడిగి తెలుసుకోవడమే కాకుండా తగు సూచనలు చేశారు. సీసీ రోడ్డు పనులకు భూమిపూజబెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమి పూజ చేశారు. అంతకు ముందు ఆయన ముత్తన్నపేట గ్రామంలో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నిర్ణీత గడువులోగా ఆయా సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయించాలని, పనుల నాణ్యతను పర్యవేక్షించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.పరామర్శ బెజ్జంకి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన జంగిటి రాజయ్య కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ప్రభుత్వ విద్యకు మరో ముందడుగు




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 15** యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో రూ. 3.65 కోట్ల సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ ఐఐ-స్పార్క్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్ తో కలిసి బుధవారం ప్రారంభించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 4,673 మంది విద్యార్థినుల భద్రత, సౌకర్యం మరియు నాణ్యమైన విద్యను దృష్టిలో ఉంచుకుని సోలార్ ఫెన్సింగ్, బంకర్ బెడ్స్, అత్యాధునిక రోబోటిక్స్ఐ సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, డబ్బు కంటే నాణ్యమైన విద్యే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యంతో చదివి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలి అని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో బోధన కొనసాగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ 14 వ వార్డ్ కౌన్సిలర్ తమ్మిటి పాండు యాదవ్ ఐ ఓ సి ఎల్ ప్రతినిధులు నిర్మాణ ఓ ఆర్ జి సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్స్ వ్యక్తిగత విజయానికే కాదు, సమాజ ప్రగతికి దేశ అభివృద్ధికి కూడా బలమైన పునాది - సీఎం రేవంత్ రెడ్డి




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 15:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు శరవేగంగా మారుతున్న ప్రపంచ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని యువత విద్యతో పాటు జీవితానికి, ఉపాధికి, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే నైపుణ్యాలను నేర్చుకోవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు అభిప్రాయపడ్డారు.యువత తమలోని ప్రతిభను, నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఎదగాలని "వరల్డ్ యూత్ స్కిల్స్ డే"సందర్భంగా పేర్కొన్నారు. స్కిల్స్ వ్యక్తిగత విజయానికే కాదు, సమాజ ప్రగతికి, దేశ అభివృద్ధికి కూడా బలమైన పునాది అని పేర్కొన్నారు. యువత ఎప్పటికప్పుడు స్కిల్స్ అందిపుచ్చుకోవాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను ఆధునిక సాంకేతిక విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రత్యేకంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆధునిక ప్రపంచంలో వ్యవస్థలకు అవసరమైన నైపుణ్యత అందుబాటులో లేకపోవడం నిరుద్యోగానికి దారితీస్తోందని పేర్కొన్నారు."నేర్చుకోవడం ఆపొద్దు... స్కిల్స్ పెంచుకోవాలి... మీ విజయంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా మీ వంతు పాత్ర పోషించండి. నైపుణ్యమే ఆత్మవిశ్వాసానికి, ఉపాధికి, సుస్థిర భవిష్యత్తుకు మార్గం. ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం సందర్భంగా యువతకు శుభాకాంక్షలు" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం ను మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత సహకార సంఘం నూతన కమిటీ సభ్యులు



**మీడియా టుడే వలిగొండ జూలై : 15** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ లక్ష్మీనరసింహస్వామి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనవారు బుధవారం రోజు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని అతని నివాసంలో మర్యాదపూర్వం కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి చేనేత సహకార సంఘం వలిగొండ పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన దొంత శ్యాంసుందర్ ఉపాధ్యక్షులుగా జెల్లా నరహరి కార్యదర్శి గంజి వెంకటేశ్వర్లు లతోపాటుగా వలిగొండ పద్మశాలి కుల పెద్దలు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ప్రభుత్వం యం అందించాలని నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే స్పందించి చేనేత సహకార సంఘం అభివృద్ధికి తోడుబాటు అందిస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి. పాలకవర్గ సభ్యులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడికి సన్మానం




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 15** ఆర్మూర్ పట్టణంలో ఇటీవల గెలుపొందిన పట్టు చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్ ని బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచెట్టి గంగాధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు పోల్కం వేణు, పట్టు చేనేత సహకార సంఘం ఎన్నికలలో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన షికారి శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొచ్కర్ పాన్ శ్రీనివాస్, బొట్టు రాజు, దోండి ఈశ్వర్, శ్రావణ్, అరుణ్, పోచంపాడ్ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జెస్సు అనిల్, యుగంధర్, వివేకానంద్, చెన్నారెడ్డి, కలిగోట ప్రశాంత్, చిట్టి బాజన్న, గోపి, అనేక్, నారాయణ, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ పీఏసీఏస్ చైర్మన్ గా గరిసె రవి నియామకం




**మీడియా టుడే వలిగొండ జూలై: 15** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వలిగొండ పిఎసిఎస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గరిశె రవిని పిఎసిఎస్ చైర్మన్ గా నియామకం చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ నియామకమైన గరిశె రవి గతంలో రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా పని చేశారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జిల్లా నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులుగా మైసోళ్ళ రామ నర్సు, కణతల రత్నమాల నియామకం




**మీడియా టుడే వలిగొండ జూలై : 15** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు మైసోళ్ళ రామ నర్సు, కణతాల రత్నమాల అశోక్ రెడ్డి లను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామకం చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్. వలిగొండ మండలానికి చెందిన వీరిని జిల్లా కార్యవర్గం సభ్యులుగా నియమించారు. మైసోళ్ళ రామ నర్సు, కణతాల రత్నమాల అశోక్ రెడ్డి లను జిల్లా కార్యవర్గ సభ్యులు నియమించినందుకు మండల పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతా పార్టీ నూతనంగా నియమించిన జిల్లా కార్యవర్గంలో వలిగొండ మండలానికి చెందిన మై సోల్ల రామ నర్సు కణతాల రత్నమాల అశోక్ రెడ్డి లకు జిల్లా కార్యవర్గంలో కార్యవర్గ సభ్యులు ని మించిన జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ నియమించడం జరిగినది. మండలానికి చెందిన జిల్లా కార్యవర్గంలో నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

మీడియా టుడే

గురువారం,జూలై 16, 2026

# అద్దె వాహనాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**-అద్దె వాహన దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహమాన్,**



**మహబూబ్‌నగర్, మీడియా టుడే. జూలై 15:-**
మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గలప్రభుత్వ అద్దె వాహనాల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం జిల్లా పరిధి లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సేవలు అందిస్తున్న అద్దె వాహనాలను నిలిపివేసి, ప్రభుత్వానికి మర్యాదపూర్వకంగా నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. 1. అద్దె వాహనాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.. ప్రస్తుతం ఉన్న ?33,000 నెలవారీ అద్దెను ?55,000కు పెంచాలి. 3. ప్రతి నెల అద్దె బిల్లులను 5వ తేదీలోపు తప్పనిసరిగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటే రేపటి నుంచి అద్దె వాహనాలను యథావిధిగా విధుల్లోకి తీసుకువస్తాము. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే, తమ డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మెను కొనసాగించాల్సి వస్తుందని ప్రభుత్వానికి వినయపూర్వకంగా తెలియజేస్తున్నాము.ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ అద్దె వాహనాల రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహమాన్, జిల్లా అధ్యక్షులు రఘు, అలాగే ధర్మ నాయక్, రాకేష్, తిరుపతి, షారుఖ్, విజయ్, కిషన్, సుధాకర్ రెడ్డి, అర్షద్ కనకప్ప నర్సింహా ప్రసాద్ అసద్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా రైతుల రుణం తీర్చుకుంటాం

**జవీ రేవంత్- భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని KLRÅ సూచన**

**ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ కు భూమిపూజ**

**మూసీ ప్రక్షాళనతో కాలుష్యం తగ్గుతుంది: కిచ్చెన్న**




**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 15 న్యూస్,**
భారత్ ఫ్యూచర్ సిటీ కోసం వేలాది ఎకరాల భూములు ఇచ్చిన రైతుల రుణం తీర్చుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి గారు అన్నారు.ఇవాళ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ కోసం భూమి పూజ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో వెనక్కి పోకుండా భూమికి పరిహారంతోపాటు వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ఖూ= కు సూచించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు మాట్లాడుతూ... అమెజాన్ డేటా సెంటర్ కోసం 202 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును రెండేళ్లల్లో పూర్తి చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని చెప్పారు.అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలో పరిశ్రమలు, ఏఐ ఆధారిత స్టార్టప్స్ వేగం పుంజుకుంటుందని ఖూ= ఆశాభావం వ్యక్తం చేశారు. 2025 డిసెంబర్ లో గ్లోబల్ సమ్మిట్ లో జరిగిన ఒప్పందాల ప్రకారం ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని కిచ్చెన్నగారు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని లక్ష్మారెడ్డి తెలిపారు. మూసీ నది ప్రక్షాళనతో హైదరాబాద్ లో కాలుష్యం తగ్గుతుందన్నారు.

# తాటి శ్రీనివాస్ రెడ్డి కి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులుఅర్పించారు



**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా మీడియా టు డే రిపోర్టర్**
త్రిపురారం మండల కేంద్రంలో తాటి శ్రీనివాస్ రెడ్డి గారు అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అలంపల్లి జానయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,సీనియర్ నాయకులు మారుతీ భారత్ రెడ్డీ,అనుముల అనంత్ రెడ్డీ,పిఏసిఏస్ మాజీ చైర్మన్ అనుముల నర్సిరెడ్డి,మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పిబిశ్రీనివాస్, జి చంద్రారెడ్డి, అనుముల రాంరెడ్డి,మర్ల అనిల్ రెడ్డీ,గోపు శ్యాంసుందర్ రెడ్డి,వలసాని సైదులు,పడిశాల కొండల్ మార్కెట్ రవి,ఉగ్గిడి సైదులు,రసమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దిలావర్ పూర్ లో అర్ధ రాత్రి దొంగల హల్చల్ 80వేల నగదు,10 గ్రాముల బంగారం చోరీ



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (మీడియా టుడే) జూలై 15:**
నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి రెండు ఇండ్ల లో చోరీ ఘటన గ్రామం లో అలజడి సృష్టించింది. గ్రామం లోని గౌరీ పోషెట్టి, పాల్దే ముత్యం ఇంట్లో చొరబడి 80 వేల రూపాయలు నగదు తో పాటు 10 గ్రాముల బంగారం దొంగలు దోచుకెళ్లారు. రూమ్ కు తాళం వేసి ఉండడంతో గమనించిన దొంగలు ఇదే అదును తో తాళాలు పగలగొట్టి బీరువాలో దాచిన డబ్బు బంగారం దోచుకెళ్ళారు. ఈ తతంగం అంతా పక్కన ఉన్న ప్రైవేట్ స్కూల్ బయట సి సి కెమెరా లో రికార్డు అయింది. సీసీ కెమెరాలు ముగ్గురు దొంగలు ఇద్దరు లోపల ఉండి ఒకరు బయట కాపు కాసి మెల్లగా పని పనికానిచ్చారు. ఉదయం బయటకి వెళ్లి చూడగా రూమ్ తాళాలు పగలగొట్టి ఉండడంతో బాధితులు లబోదిబోమని ఏడ్చారు. పక్కన ఉన్న వారంతా మేలుకొని దిలావర్ పూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఎస్ఐ రవీందర్ దొంగతనం జరిగిన తీరు పరిశీలించి నిర్మల్ నుండి క్లూస్ టీం ని రప్పించారు. చుట్టుపక్కల పరిసరాలు పరిశీలించి త్వరలోనే దొంగను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# బోధన్‌లో జూలై 19న ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**అచన్ పల్లి, అలివేలిమంగ దేవాలయం నుండి టీటీడీ కళ్యాణ మండపం వరకు భక్తిశోభ**




**మీడియా టుడే: నిజామాబాద్ జిల్లా, బోధన్ మండలం (జూలై 15:)**
ప్రపంచవ్యాప్తంగా జూలై 16 నుండి 24 వరకు జరగనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవా లలో భాగంగా, బోధన్ పట్టణంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో రథయాత్రను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి రత్నమై రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 19వ శనివారం మధ్యాహ్నం 1:00 గంట నుండి 2:00 గంటల మధ్య ఆచన్ పల్లి అలివేలు మంగమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలతో రథయాత్ర ప్రారంభమవుతుంది. ఈ ఆధ్యాత్మిక రథయాత్రకు శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు ముఖ్య అతిథులుగా విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభిస్తారు. ఈ యాత్ర శక్కర్ నగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా సాగి, చివరగా టీటీడీ కళ్యాణ మండపానికి చేరుకుంటుంది. కళ్యాణ మండపంలో శ్రీ జగన్నాథునికి 1008 రకాల ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మహా హారతి నిర్వహిస్తారు. ఈ వేడుక కు వచ్చే భక్తుల కోసం ఇప్పటికే 10,000 వేలు, కాజా ప్రసాదాలు, 108 రకాల భోగ పదార్థాలను ఇస్కాన్ కమిటీ సిద్ధం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ పరిసర ప్రాంతాల భక్తులందరూ కుటుంబ సమేతంగా ఈ రథయాత్ర లో పాల్గొని, జగన్నాథుని రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఇస్కాన్ బోధన్ కమిటీ ప్రతినిధి రత్నమై రాధిక కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇస్కాన్ ప్రతినిధులు, నిర్వాహకులు భక్తుల సదుపాయాల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయుచున్నట్టు తెలియజేశారు.

# బాలాపూర్ డివిజన్(62)+HMC నుండీ బీజేపీ, బిఎస్పి బిఆర్ఎస్ పార్టీల నాయకులు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 15 న్యూస్,**
ఈరోజు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోగల బాలాపూర్ డివిజన్ (62)+ఎవీజ పరిధిలో నుండి తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే,టీపీసీసీ సెక్రెటరీ ఎల్మెటి అమరేందర్ రెడ్డి గారు మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారి చొరవతో టీపీసీసీ కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే,మహేశ్వరం నియోజవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(ఖూ=) గారి ఆధ్వర్యంలో దీ=ూ , దీభూ , దీూ పార్టీల నుండి దొడ్డి శ్రీకాంత్ గారు,చింతకింది భాను గారు మరియు బోదాస్ రాఘవేంద్ర గారి ఆధ్వర్యంలో 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దీవీజ మాజీ కార్పొరేటర్ బాలు నాయక్,వీవీజ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు, జల్పల్లి పార్టీ ప్రెసిడెంట్ హైమ్మద్ బామ్, కంటెస్టెడ్ ఎంపీటీసీలు గుండోజి వెంకట్ చారి,ఎర్ర సుదర్శన్, రావుల లింగం,వంగేటి మధుసూదన్ రెడ్డి,కొండ శ్రీధర్ రెడ్డి,వరికుప్పల సురేష్(టిల్లు),మేకల కిరణ్,చింతపట్ల పవన్ కుమార్,మేకల మహేందర్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల కొమురయ్య,గుండ్ల శ్రీశైలం,మైత్రి ఆనంద్ ,మదారి



భాస్కర్,గిరి నాయక్,ప్రేమ కుమార్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ

**రూ.3 లక్షల విలువైన కాపర్ వైర్ అపహరణ - మూడోసారి చోరీ.. రైతుల్లో ఆందోళన**



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 15:**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలోని సంత వెల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో గుర్తుతెలియని౦డగులు కాపర్ వైర్లను చోరీ చేశారు. ఈ ఘటనతో పెద్దమారూర్, చిన్నమారూర్, వెల్లటూర్, కొప్పునూరు గ్రామాలకు చెందిన సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరాపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది.సమాచారం అందుకున్న వెంటనే వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాషువా, ఇరిగేషన్ శాఖ అధికారి కవిత సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లోని సుమారు వెయ్యి లీటర్ల ఆయిల్‌ను బయటకు వదిలేసి, దాదాపు రూ.3 లక్షల విలువైన కాపర్ వైర్‌ను దుండగులు అపహరించినట్లు అధికారులు తెలిపారు.ఘటన స్థలంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దుండగులను గుర్తించడం కష్టంగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి,ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు వెల్లడించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ల చోరీ జరగడం మూడోసారి కావడం గమనార్హం.వరుస చోరీలతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంపతారా చెట్లను తొలగించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఈ ఘటన స్థల పరిశీలనలో లైన్‌మెన్ ఈశ్వరయ్య, నరేష్, లిఫ్ట్ సిబ్బంది సాయిరాం , తిరుపతి, శ్రీనివాసులు లష్కర్లు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, బాలయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**నడిగూడెం, జూలై 15(మీడియా టుడే)-:**
కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు ఓడిపోయిన దగ్గర నుండి మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల పైన తరచు చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ అన్నారు మండల కేంద్రంలో నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం చేసి,అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో మల్లయ్య యాదవ్ పై కేసు చేయాలని ఫిర్యాదు చేశారు.వారు మాట్లాడుతూ ప్రజా పాలన ఏర్పడ్డ దగ్గర నుంచి రైతులకు విద్యార్థులకు పేద మధ్యతరగతికి వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు సన్న బియ్యం రుణమాఫీ రైతు భరోసా వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారాని కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు దక్కుతుందన్నారు మరొకసారి ముఖ్యమంత్రి పైన మంత్రి



పైన ఎమ్మెల్యే పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు . కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా బాల కార్మికుడికి విద్యావకాశం కల్పించిన అధికారులు



**ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (మీడియా టుడే)జూలై 15**
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్-శ××'లో భాగంగా నర్సాపూర్ మండల కేంద్రంలో ఒక బాల కార్మికుడికి అధికారులు అండగా నిలిచారు. బుధవారం స్థానిక వెల్డింగ్ షాపులో పనిచేస్తున్న ఒక బాలుడిని గుర్తించి, అతడిని బాల కార్మిక వ్యవస్థ నుండి విముక్తం చేశారు.బాలుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అధికారులు అతడికి చదువు బాట పట్టించారు. అతడి పదవ తరగతి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన అధికారులు, దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ కల్పించారు. సకాలంలో స్పందించి బాలుడికి అడ్మిషన్ ఇచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ పి. సుదర్శన్‌ను ముస్కాన్ బృందం ప్రత్యేకంగా అభినందించింది.ఈ సందర్భంగా ముస్కాన్ బృందంలోని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ యం. అజయ్ మాట్లాడుతూ, "18 ఏళ్ల లోపు వయస్సు ఉండి, చదువుకోవాల్సిన వయస్సులో పనులు చేస్తున్న పిల్లల సమాచారం మాకు అందిస్తే, వారిని చదువు వైపు మళ్ళించేలా అన్ని చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇటువంటి పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో ముస్కాన్ బృందం సభ్యులు యం. అజయ్ (పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్), జి. వినయ్ (కార్మిక శాఖ), ఎస్. నరేందర్ (జిల్లా బాలల న్యాయ సలహాదారు) మరియు డి. హారిక (విజన్ ఎన్‌జీఓ) తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేతలను అభినందించిన పోలీసులు

**ప్రపంచ స్థాయిలో రికార్డు సాధించడం గర్వకారణం - ఆత్మరక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలి- సీఐ శివ శంకర్ నాయక్.**

**కోదాడ, జూలై 15 (మీడియా టుడే)-:**
కరాటే పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏప్రిల్ 26న నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే పోటీల్లో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రపంచ వేదికపై కోదాడ పేరును మారుమోగించిన కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్, ఆయన శిక్షణలోని విద్యార్థులను సిఐ శివశంకర్, ఎస్ఐలు అభినందించి సన్మానించారు. అనంతరం సిఐ శివశంకర్ మాట్లాడుతూ కఠోర సాధన, నిరంతర శ్రమతోనే ఇలాంటి అంతర్జాతీయ విజయాలు సాధ్యమవుతా యన్నారు. కరాటే వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, ఈ విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ముఖ్యంగా ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. కోదాడ చరిత్రలో ఈ గిన్నిస్ రికార్డ్ సాధన ఒక చిరస్మరణీయ ఘట్టంగా



నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కుసుమ ఉపేందర్ రెడ్డి, అజయ్ కుమార్, మల్సూర్, విజేతలైన విద్యార్థులు పొక్కుల ప్రణీత్, పొక్కుల రక్షిత్, శీలం వరుణ్, కంకిపాటి ఉదితి, తిరగమల్ల వేదశ్రీ నిత్య, మోకా అక్షయ, మోకా అక్షిత, వేముల కరుణ్ కుమార్, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ అక్క”- విద్యార్థినిలకు భరోసా




**చిలుకూరు, జూలై 15 (మీడియా టుడే)-:** ఎస్పీ నరసింహా ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనలతో, కోదాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ సిబ్బంది విద్యార్థినుల్లో భద్రతా భావన పెంపొందించడం, మహిళల రక్షణపై అవగాహన కల్పించడం కోరకు “పోలీస్ అక్క” కార్యక్రమం ను చిలుకూరు మండల పరిధిలో గల కవిత జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి విద్యాసంస్థలో విద్యార్థినులకు భరోసాగా నిలవడమే ‘పోలీస్ అక్క’ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా లి‘పోలీస్ అక్క’లిను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం పంచుకోవద్దని విద్యారి నులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే దయల్--112, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్--1930 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

# ప్రతీ ఇంటా ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ పిలుపు- కేంద్ర ప్రభుత్వ ‘జల జీవన్ మిషన్ అభియాన్’ ఆధ్వర్యంలో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం**



**మీడియా టుడే: నిజామాబాద్ జిల్లా : జూలై 15): బోధన్ మండలం:** కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ‘జల జీవన్ మిషన్ అభియాన్’ లో భాగంగా వర్షపు నీటి సంరక్షణ మరియు ఇంకుడు గుంతల ఆవశ్యకతపై బుధవారం బోధన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు కమీషనర్ మాట్లాడుతూ “వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడే భూమిలోకి ఇంకిపోయేలా చేయాలి. అప్పుడే అంతరించి పోతున్న భూగర్భ జల మట్టాలను మనం పెంచుకోగలం. భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి రాకుండా చూడాలంటే నీటి సంరక్షణే ఏకైక మార్గం” అని తెలిపారు. వర్షపు నీటిని ఎక్కడికక్కడే ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు పిలుపు నిచ్చారు. పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలతో పాటు ప్రతీ ఇంట్లో విధిగా ఇంకుడు గుంతలను (.రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ ) నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమీషనర్‌తో పాటు పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తక్షణమే సీఎం రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలి

**ఐజ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు**

**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజుల ( జూలై 15 )** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అత్యంత వివాదాస్పద, అన్-పార్లమెంటరీ వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు రైతుల తో కలిసి అలంపూర్ నియోజకవర్గం ఐజ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూబీఆర్ఎస్ నాయకుల ను కోసి వారి రక్తాన్ని పంటల మీద చల్లితే అవే పండుతాయి అంటూ హింసను ప్రేరేపించేలా, రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించి సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడిన రేవంత్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (దీచీా), 2023 కింద తక్షణమే ఖీ×= నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేసారు.రైతులకు నీళ్లు ఇవ్వండి అని అడిగిన పాపానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్దేశించి వాళ్లను కోసి పంట పొలాలకు వాళ్ళ రక్తమును చల్లితే అవే పండుతాయి అని దుర్మార్గమైన నరహంతక భాషలో మాట్లాడడం సిగ్గుచేటు.ఈ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల సిగ్గు పడుతున్నామని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కేమో నీళ్లు తెలంగాణకేమో కన్నీళ్లు రేవంత్ రెడ్డి రక్తం మరిగిన రక్త పిశాచి లాగా వ్యవహరించడం చాలా బాధాకరం ఇవాళ మీరిచ్చిన హామీలు 6 గ్యారెంటీలు 420 లను అమలు చేయండి అని మేము అడుగుతా ఉంటే ప్రతిపక్ష నాయకుల పైన అడ్డమైన మాటలు మాట్లాడుతూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు ఈ రాష్ట్రంలో ఈరోజు రైతుల పైన ఉరితాలు.విద్యార్థులకు ఫీజు రెంబర్స్ మెంట్ లేకుండామోసం..నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్త చేయకుండా జీవితాలతో చెలగాటం ఆడుతూ నరహంతక భాషలో మాట్లాడుతుంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న సందర్భంగా తక్షణమే ఆయన పైన కఠినమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోఆప్షన్ సభ్యులు మౌలా, అంజి, అశ్వ పెద్దయ్య, బైనపల్లి మైబు, నరేష్, వీరేష్, రాజు, రజక్, గంగన్న, చిన్న, ఆటో వెంకట రాములు, ఎండి మైబు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న మోడీ రేవంత్ రెడ్డి:సిఐటియు



**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** కార్మిక హక్కులను దేశ ప్రధాని మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కాలరాస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు సహాయ కార్యదర్శి పైల గణపతి రెడ్డిని అన్నారు. బుధవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో వైవిఆర్ ఫంక్షన్ హాల్లో మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం నోముల స్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను పూర్తిగా విస్మరిస్తూ కార్మిక వర్గాన్ని ఎలాంటి చట్టాలు లేకుండా శ్రమను దోచుకుంటుందని అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను కార్మిక వర్గం సాధించుకున్నదని బ్రిటిష్ వారి కాలం నుండి అనేక హక్కులు ఉన్నాయని నేడు బిజెపి అధికారంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కార్మిక చట్టాలను లేకుండా చేస్తూ కార్మిక వర్గాన్ని ఆనిచివేస్తూ.. ఏళ్ల తరబడిగా అనేక రంగాల్లో ఉద్యోగ కార్మికులు పనిచేస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం చెల్లించడం లేదని పని వేళలు కూడా ఆడ మగ తేడా లేకుండా రాత్రి వేళల్లో కూడా పని చేయించడం సరికాదని ఈఎస్ఐ పీఎఫ్ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నదని దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు పెట్టుబడిదారీ కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలు తీసుకొస్తూ ఏజెన్సీల పేరుతో కాంటాక్టుల పేరుతో కార్మికుల శ్రమను వారికి దోచిపెడుతుందని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనం లేక పెరుగుతున్న ధరలకు అనుకూలంగా లేక ఇబ్బందులు పడుతున్నారని మల్టీపర్పస్ విధానం రద్దుచేసి కార్మికులకు అందరికీ సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మోడీ దేశ పరిపాలన నుండి తప్పుకోవాలని కార్మిక వర్గం పోరాటాల్లోకి కార్మిక వర్గం పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల భిక్షం,రైతు సంఘం నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ కూరెల్ల కిష్టయ్య,నాయకులు రాగడి శీను,సుదగాని రమేష్, కూరెల్ల సైదులు,వీడి యాదయ్య,కళల లక్ష్మయ్య, కవితా,సంధ్య,పద్మ,ఉప్పలమ్మ, ఎల్లమ్మ,చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల రీసర్వేకు లైసెన్స్ సర్వేయర్లు సహకరించాలి

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 15)** ప్రభుత్వం గ్రామాల రీసర్వేకు జిల్లాలో మొదటి దశలో 70 గ్రామాలను ఎంపిక చేసిందని, లైసెన్స్ సర్వేయర్లు సహకరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రీసర్వేకు సంబంధించి జిల్లాలోని లైసెన్స్ సర్వేయర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల రీసర్వేకు నిర్ణయించినందున లైసెన్స్ పొందిన సర్వేయర్లకు పారితోషికం చెల్లించి సర్వే పనులు చేయించుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే పారితోషికం సరిపోదనే విమర్శలు చేయకుండా భవిష్యత్తులో లైసెన్స్ సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయనే ఆశావహ దృక్పథంతో ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు లైసెన్స్ సర్వేయర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు సర్వేకు సంబంధించి శిక్షణ ఇచ్చి అర్హులైన వారందరికీ లైసెన్స్ సర్వేయర్లుగా గుర్తింపు ఇచ్చినప్పటికీ తమకు స్థిరమైన ఉపాధి, ఆదాయ అవకాశాలు ఇవ్వనందున ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామాల రీసర్వేకు తమ సేవలందించాలంటే ప్రభుత్వం పారితోషికం పెంచాలని, టిఎ, డిఎ, తదితర అలవెన్స్ లు కల్పించాలన్నారు. లేదంటే ప్రతినెల కనీస వేతనంగా తమకు రూ.30000 చొప్పున చెల్లించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్ల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో సర్వే ఏడి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



# 5వ వార్డులో కొనసాగుతున్న సర్ ఓటర్ ప్రక్రియ.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 15):** అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బుధవారం సర్ ఓటర్ ఎలిమినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సర్ ఓటర్ ఫారాలను నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి పట్టణంలోని ఐదవ వార్డులో గల బొడ్రాయి వద్ద సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్ ఫారాలను నింపి అప్లోడ్ చేయించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# అద్దె వాహనాల బకాయిలు చెల్లించాలి




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:** పెట్రోలు, డిజిటల్ ధరలు పెరిగినందున జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖలకు వినియోగించే అద్దె వాహనాలకు చెల్లించే అద్దెలను పెంచాలని అద్దె వాహన యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు చింతలచెరువు పవన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అద్దె కారులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గతంలో పెట్రోలు ధర లీటరు 54/- వున్నప్పుడు అద్దె వాహనాలకు నెలకు 33000/- చెల్లించే వారని, ప్రస్తుతం పెట్రోల్ ధర లీటరు 106/- వున్నందున అద్దె వాహనాలకు నెలకు 55000/- చెలించాలని వారు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం లో అద్దె వాహనాల డ్రైవర్ లకు రెస్ట్ రూం సౌకర్యం కల్పించాలని, కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. వివిధ విభాగాల నుండి అద్దె వాహనాలకు గత పది నెలల నుండి కిరాయిలు చెల్లించడం లేదని, అద్దె వాహనాలకు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కు ప్రజావాణి లో తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. కాబట్టి తమకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, తాము డ్రైవర్ లకు వేతనాలు, పెట్రోల్ ఖర్చులు స్వంతంగా చెల్లించవలసి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ వెంకన్న, కోశాధికారి తన్నీరు మహేష్, సభ్యులు రహీం, సాయికుమార్, హరీష్, సందీప్, ప్రదీప్, జీవన్, కృష్ణ, గోవర్ధన్, శ్రీకాంత్, సిద్దార్ధ, మధు, షరీఫ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించిన పి.ఎం. శ్రీ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని





**కోదాడ, జూలై 15 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణంలోని పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని మోక అక్షయ గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామి కావడం పాఠశాలకు ґ ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో నిర్వహించిన “అత్యధిక మంది పాల్గొన్న కరాటే ప్రదర్శన (ఘుతీస్త్రవర్ ఖుతీఫ్వ ఐఅంజూశ్రీఖఎ)“లో 1,212 మంది పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పగా, అందులో మోక అక్షయ కూడా పాల్గొని ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అక్షయ ప్రతిభ, కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు కోదాడ పట్టణానికి గర్వకారణమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు మోక అక్షయను ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పరామర్శ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 15 :** ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం ఒడ్డేట్ పల్లి, అమ్రాద్, బోర్గం, మాణిక్ బండార్, గొట్టుముక్కల, మంతాపూర్ గ్రామాలలో ఇటీవల చనిపోయిన బిజెపి కార్యకర్తల కుటుంబాలను మరియు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారిని బిజెపి నాయకులతో కలిసి పరామర్శించిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఈ సందర్భంగా వారికి ఏ విధమైన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు అలాగే చికిత్స కోసం తనను సంప్రదించాలని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మోహన్, మాజీ ఎంపీటీసీ వడ్డెన్న, ఒడ్డెట్ పల్లి సర్పంచ్ సత్యం, ముల్లంగి సర్పంచ్ ధర్మపతి, మామిడిపల్లి రాజేందర్ రెడ్డి, గొట్టుముక్కల సంజీవ్, రమేష్ నాయక్, రాజేశ్వర్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రామలింగయ్య



**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్ ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ)జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ నియమించారు.పార్టీ అభివృద్ధికి గ్రామ స్థాయి నుంచి నిరంతరం కృషి చేస్తున్న రామలింగయ్యకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్రాముల రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డితో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయన నియామకంపై మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# జగదేవ్‌పూర్‌లో అభివృద్ధి పనులపై అధికారుల ఫోకస్



**జగదేవ్‌పూర్, జూలై 15 (మీడియా టుడే):** వర్షాభావంతో ఎండిపోతున్న బోర్లకు పునర్జీవం కల్పించే లక్ష్యంతో చేపట్టిన రీఛార్జ్ స్ట్రక్చర్ పనులను గజ్వేల్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ మేరీ, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి బుధవారం జగదేవ్‌పూర్ గ్రామంలో పరిశీలించారు. మార్కెట్‌లోని బోరు వద్ద గ్రామ సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు.అనంతరం పాత గ్రామపంచాయతీ సమీపంలో నిర్మించనున్న కమ్యూనిటీ సామూహిక మరుగుదొడ్ల స్థలాన్ని పరిశీలించిన అధికారులు, నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహమ్మద్ ఖాజా, పంచాయతీ కార్యదర్శి విద్య వికాస్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలేరు రైల్వే అండర్ పాస్‌తో ప్రజలకు ఊరట

### ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే ఐలయ్య మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్



**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఇటీవల పూర్తయిన అండర్‌పాస్ నిర్మాణాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే,అప్పటి మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా రైల్వే గేటు అవతల ఉన్న 8, 9, 10, 11, 12 వార్డుల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రోగులు, వృద్ధులు రాకపోకల్లో అనేక అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయించి గేటు అవతల ప్రాంత ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని కొనియాడారు. ఈ అండర్‌పాస్ అందుబాటులోకి రావడంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు పట్టణ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. ఆలేరు పట్టణ ప్రజల తరఫున ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పరిశీలన కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, జట్ట నీరజా సిద్దులు, కాంగ్రెస్ నాయకులు చిన్నం యాదగిరి శికిలం శ్రీను, వెంకట్ రెడ్డి, తాళ్లపల్లి మహేష్, ఆలేరు పట్టణ అఖిలపక్ష నాయకుడు బందెల సుభాష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేర్‌లో కుమ్మర్ల తొలి బోనం జాతర కరపత్రం ఆవిష్కరణ

**మీడియా టుడే,జూలై 15/ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం(టిఆర్కేఎస్)రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ మరియు రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం జిల్లా కమిటీ పిలుపు మేరకు జూలై 16, 2026న హైదరాబాద్‌లోని శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం, లోయర్ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న ఆషాఢ మాసం కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా ఆలేర్ పట్టణ కేంద్రంలో బుధవారం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లో జరిగే కుమ్మర్ల తొలి బోనం జాతరకు ఆలేరు మండలంతో పాటు పరిసర ప్రాంతాల కుమ్మరి సోదరులు, సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు కొరుటూరి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, మండల సలహాదారు గంగాధరి సత్తయ్య, సాయిగూడెం



గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి పరమేష్, కోరుటూరి ఇస్తారి, గంగాధరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి హత్యకు ప్రతీకారం ఐదుగురు నిందితుల అరెస్ట్

**శెట్టి ఆత్మకూర్ హత్య కేసును వేగంగా ఛేదించిన గద్వాల పోలీసులు**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ వై. మొగులయ్య**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 15)**

పాత కక్షలను మనసులో పెట్టుకొని ఈనెల 10వ తేదీన గద్వాల మండలం శెట్టి ఆత్మకూర్ గ్రామ శివారులోని పొలాల్లో గుంటిపల్లి రాజు ఏ డోజర్ రాజు (42) అనే వ్యక్తిని కర్రలతో కొట్టి దారుణంగా హత్య చేసిన కేసులో ఐదుగురిని గద్వాల్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం గద్వాల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వై. మొగులయ్య కేసు వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ టంగుటూరి శ్రీను, రూరల్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ పాల్గొన్నారు.కేసు వివరాలుశెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన గుంటిపల్లి రాజు ఈనెల 10న సాయంత్రం గ్రామానికి చెందిన కృష్ణయ్య గౌడ్ పొలం వద్ద బోరు వేస్తుండగా చూడటానికి వెళ్ళాడు. ఆ సమయంలో పాత కక్షలను మనసులో ఉంచుకున్న ప్రత్యర్థులు కర్రలతో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్ర రక్తగాయాలైన రాజును గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు గుంటిపల్లి రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గద్వాల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**తండ్రి హత్యకు ప్రతీకారంగానే..**

పోలీసుల విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. మృతుడు గుంటిపల్లి రాజుకు, అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు భార్య సైదమ్మతో గతంలో అక్రమ సంబంధం ఉండేది. ఈ విషయమై 2017లో జరిగిన గొడవలో రాజు చేతిలో ఆంజనేయులు హత్యకు గురయ్యాడు. ఆ కేసులో రాజుకు కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించగా, అతడు హైకోర్టు నుండి బెయిల్ తెచ్చుకుని బయట తిరుగుతున్నాడు. తమ తండ్రిని చంపిన రాజుపై కక్ష పెంచుకున్న ఆంజనేయులు కుమారులు దొబ్బలి విజయ్ కుమార్, బాల నేరస్థుడు మరియు బంధువులు దొబ్బలి లోకేష్, గోవర్ధన్, దొబ్బలి శ్రీరాములు కలిసి ఈనెల 10న ఒంటరిగా దొరికిన రాజును కర్రలతో కొట్టి హతమార్చారు.

**రికవరీ మరియు అభినందనలు**

సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులను బుధవారం గద్వాల పట్టణంలోని కోట ప్రాంగణంలో అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు (హోండా యూనికార్న్, స్ప్లెండర్ ప్లస్), ఒక వీవో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించిన సీఐ టంగుటూరి శ్రీను, రూరల్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మా కే నామ్ ఏక్ పౌధా కార్యక్రమం

### -ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు

### -క్షత్రియ పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 15 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న మా కే నామ్ ఏక్ పౌధా కార్యక్రమాన్ని క్షత్రియ పాఠశాలలో, చేపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్. హెచ్. ఓ సత్యనారాయణ, విద్యాసంస్థల కార్యదర్శి ఆల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ డా. వొగ్గు విజయలక్ష్మి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించడం అంతకంటే ముఖ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కను చిన్నబిడ్డను పెంచినట్లు ప్రేమతో సంరక్షించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కూడా మొక్కల పరిరక్షణలో బాధ్యతాయుతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కళాశాల కార్యదర్శి ఆల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ, వృక్షో రక్షతి రక్షిత అనే సూక్తిని గుర్తుచేస్తూ, ఆక్సిజన్, పరిశుభ్రమైన వాతావరణం మరియు పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు. మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రతి విద్యార్థికి తాను నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యతను అప్పగించారు.

# సామాజిక స్పృహ తో ఆలోచన చేస్తే సహాయం చేసే అవకాశం ఉంది

### సామాజిక కార్యకర్త డా లక్ష్మి వీరమల్లు

**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** సకల సంపద దోచుకునే అవకాశం ఉంది కాని విద్యను ఎవ్వరు దోచుకోలేరు.దానం చేసే శక్తి లేకున్నా ఆ ఆలోచన ఉంటే దానం చేసే అవకాశం వస్తుంది.అదే కోవలోకి వస్తారు. ప్రముఖ సామాజిక కార్యకర్త డా లక్ష్మి వీరమల్లు చిన్న నాటి నుండే అనేక విధాలుగా కష్టాలను చవి చూస్తూ జీవన ప్రయాణం సాగింది. తనకు తోచిన విదంగా ఉడుతా భక్తిగా సహాయం చేయడం కాకుండా మిత్రుల సహకారం తీసుకుంటు అనేక స్వచంద కార్యక్రమాలు నిర్వహించడం వీరి అలవాటు చిన్న పృడు చదువుకున్న పాఠశాలలో సుమారు 12 సంవత్సరాల నుండి స్కూల్ టాపర్ కి చిరు సహాయం నగదు రూపేణా అందిస్తూ విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగేలా చేస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో అయిదు అనాథ వృద్ధులు.. చిన్న పిల్లల ఆశ్రమాలలో నాలుగు నెలల పాటు మిత్రుల సహకారం తీసుకుని నిత్యావసర సరుకుల పంపిణి చేసి మన్ననలు పొందారు.రాబిన్ హుడ్ స్వచ్ఛశీద సంస్థ ద్వారా మన ఇళ్లలో పంక్షన్ హాల్లలో వివిధ రకాల కార్యక్రమంలో మిగిలిన ఆహారం కూడా ప్రెష్ గా ఉంటే అనాధలకు, రోడ్డుమీద



ఉండే వారికి ఆహారం అందించి వారి ఆకలి తీర్చిన సంఘటనలు కోకొల్లలు. మిత్రుల ఇండ్లలో జరిగే పుట్టినరోజు పండుగలు అనేకం అనాధ ఆశ్రమాలో చేయించి ఇరువురికి సంతోషం నింపిన సంఘటనలు అనేకం. బోడుప్పల్ లో కొన్ని లక్షల మంది అనారోగ్య, ఆర్థిక సమస్యలు తెచ్చే “రా చెరువు “ శుద్ధి, సుందరికరణ కోసం అనేక సంస్థల సంఘాల నాయకుల లోతట్టు ప్రాంతం ప్రజల మిత్రుల సహకారంతో జడ్పీటీసీ,ఎంపీటీసీ,మ్మెల్యే, మంత్రుల,ఎంపీ, ఎమ్మెల్సీ, మేయర్,కమీషనర్ ఇలా అనేక మంది సహకారంతో నేడు రా చెరువు మినీ ట్యాంక్ బండ్ గా రూపం దాల్చింది.ఇదే ఒరవడిలో ఉన్నత చదువులో కూడా అనాధ పిల్లలు ముందుకు వెళ్లే క్రమంలో వారికి ఒక్కో పుస్తకం కొనుక్కోవాలి అంటే కొన్ని పుస్తకాలు వేళల్లో ఉంటాయి దాన్ని దృష్టిలో పెట్టుకొని పాత పుస్తకాల సేకరణ చేసే క్రమంలో పూజ్యులు గౌరవనీయులు విద్యావేత్త యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ దోర్నాల విజయ్ కుమార్ మరియు వారి భార్య మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ స్నేహ ప్రభ నుండి మరియు ఇతర మిత్రుల నుండి కూడా సేకరించిన పుస్తకాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ,ఎంబీఏ, గ్రూప్స్ కి ప్రిపేర్ అయ్యే వివిధ రకాల మరెన్నో ఉన్నతమైన నావల్స్ తెలుగు వ్యాస, వ్యాకరణ సంకలన ఇతి గాథలు ప్రముఖుల జీవిత చరిత్ర సమకాలీనా డిక్షనరిలు మరెన్నో వివిధ రకాల దాదాపు నాలుగు వందల పుస్తకాలు నేడు మేడ్చల్ లోని మాతృ అభయ పౌండషన్ అనాధ పిల్లల ఆశ్రమంకి అందివ్వడం జరిగింది.ఆ ఆశ్రమంలో చిన్న పిల్లల నుండి మొదలు వివిధ రకాల డిగ్రీల పిల్లలు ఉన్నారు. సుమారుగా అందరికి ఏవో ఏవో అన్ని రకాల పుస్తకాలు ఉపయోగపడే అవకాశం ఉంది. అక్కడ ఇట్టి పుస్తకాలు నిరంతరం కూడా ఒక బ్యాచ్ తరువాత మరో బ్యాచ్ కి ఉపయోగం అవుతాయి మిత్రులు,విద్యా వశీతులు, చదువు ముగిసిన విద్యార్థులు మీ వద్ద ఉన్న పాత పుస్తకాలు కూడా ఇతరులకు ఉపయోగ పడే విదంగా చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి. పుస్తకాలు ఇచ్చే వారు మాత్రమే మాకు సమాచారం ఇస్తే(సెల్ నెంబర్: 9247265801)మేము సేకరంచి అనాధ పిల్లలకు అందించే ఏర్పాటు చేయగలమని సామజిక కార్యకర్త డా లక్ష్మి వీరమల్లు అన్నారు.దయచేసి ఈ విషయం మీ మిత్రులకు చేరవేసి ఈ విదంగా కూడా విద్యా దానం చేయవచ్చు అని నిరూపించు కోవాలి అని పుస్తక దాతలకు విజ్ఞప్తి చేసారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం 15,27,272/- రూపాయలు

**మీడియా టుడే వలిగొండ జూలై : 15**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో భక్తులు స్వామివారికి సమర్పించే కట్న కానుకలు 124 రోజుల హుండి ని లెక్కించగా వచ్చిన రూపాయలు 15,27,272/- లు, శ్రీవారి కళ్యాణ కట్నాలు 28,624/-రూపాయలు నిత్యాన్న ప్రసాదం 4,803/- రూపాయలు ఆదాయం కట్న కానుకలుగా వచ్చాయని ఆలయ కార్యనిర్వాణాధికారి కొత్తపెల్లి వెంకటయ్య తెలిపారు. హుండి లెక్కింపు ఈ కార్యక్రమానికి సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ నల్లగొండ వారిచే డిప్యూటీ చేయబడిన ఏడుకొండలు జూనియర్ అసిస్టెంట్ వారి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ హుండి లెక్కింపు కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్ణేకంటి కళమ్మ యాదయ్యలు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది కెనరా బ్యాంకు మేనేజర్ అంజనీ కుమార్ శ్రీవారి సేవా సమితి వలిగొండ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన అమ్మాయికి నిన్న తాళి కట్టాడు

**నేడు అబ్బాయి తన ఇంటికి వెళ్లిగా తల్లిదండ్రులు వద్దంటున్నారని అమ్మాయికి చెప్పాడు**

**తాళి కట్టించుకొన్న ఇల్లాలు తనకు న్యాయం చేయాలంటూ అబ్బాయి ఇంటి ముందు నిరసన చేస్తున్న వైనం..**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 15)**



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం, అనంతపురం గ్రామనీకి చెందిన అబ్బాయి గద్వాలకు చెందిన అమ్మాయితో ప్రేమ వ్యవహారం నడిపి చివరికి నిన్న భీచుపల్లి ఆలయంలో వివాహం చేసుకొన్నాడు కగా వివాహం జరిగిన తర్వాత నేడు అబ్బాయి తన స్వంత గ్రామమైన అనంతపురం గ్రామానికి అమ్మాయిని తీసుకుపోగా ఇంట్లోకి రానివ్వకుండా అబ్బాయి తల్లితండ్రులు అడ్డుకుంటున్నారని విషయం అమ్మాయికి చెప్పగా అమ్మాయి ఉదయం నుండి ఇంటి ముందు కూర్చొని నిరసన చేపట్టింది

## వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలి

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి**

**రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్**



**పెన్‌పహాడ్, జూలై 15 (మీడియా టుడే)-: రిపోర్టర్**

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు ముందు వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆ తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై కనీస స్థాయిలో కూడా సమగ్ర చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. సకలాంగుల రాజకీయ ప్రజాప్రతినిధులు వికలాంగుల సమస్యలను చట్టసభల్లో సమర్థంగా ప్రస్తావించకపోవడం వల్లే వికలాంగుల హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అనేక కీలక అంశాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. అందువల్ల వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించి, వారి ప్రతినిధులకు చట్టసభల్లో అవకాశం కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను వెంటనే రూ. 6,000లకు పెంచాలని, తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా--శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, వికలాంగుల హక్కుల చట్టం--2016ను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నూతన పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఒక మహిళా వికలాంగురాలికి, ఒక పురుష వికలాంగుడికి కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, రాష్ట్ర మంత్రివర్గంలో వికలాంగులకు ప్రాతినిధ్యం ఇచ్చి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించాలని కోరారు. వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించి, అసెంబ్లీ ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేసి రాజ్యాధికారంలో వికలాంగుల వాటాను ఖరారు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గిద్దె రాజేష్ హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మంది వికలాంగులతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌ను ముట్టడిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పేర్ల సోమయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండ సైదులు యాదవ్, మున్న మధు యాదవ్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 15:**



శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై శేరిలింగంపల్లి సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు , ముఖ్య నాయకులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే , శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణా రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రక్రియను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా ప్రతి ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా , మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , నవతా రెడ్డి, విజయ్ రెడ్డి, నరేందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్



**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు, రాజాపేట మండలాల్లోని వివిధ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం సీ పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాల్వాయి వెంకటయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు హైయర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి ఒ 342 అమలుకు అడ్డంకిగా ఉన్న మెమో నెంబర్ 26659 రద్దు చేయాలని కోరుతూ అలాగే పదోన్నతులలో అడ్డంకీగా ఉన్న ఆడక్వసీ అనే పదాన్ని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,దున్న నాగేశ్వర్ రావు,రాధికా,రాజాల సౌజన్య, గంగమ్మ,లచ్చునాయక్,మధు, విజయ్ కుమార్, మౌనిక, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంతో వ్యక్తి ఆత్మహత్య



**మీడియా టుడే జూలై 15 సారంగాపూర్** సారంగాపూర్ మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన శివరాత్రి రాములు తండ్రి రాజన్న, వయసు 64 సంవత్సరాలు కులం వడ్డెర గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ప్రైవేట్ ఆసుపత్రిలో చూయించుకున్న అతని కడుపునొప్పి తగ్గకపోవడంతో బుధవారం అతని ఇంటి వద్ద దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అది గమనించిన మృతుని భార్య, కొడుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చనిపోయినట్లు డాక్టర్ నిర్ధారించారు. మృతుని కొడుకు శివరాత్రి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ వసంత్ తెలిపారు.

# లింగాల గ్రామపంచాయతీ సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే.



**మీడియా టుడే నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 15):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న ఓటర్ నమోదు, మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన ఫారాలను (ఫంలను) స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నిర్దేశిత సమయంలోగా ఈ ప్రక్రియను అత్యంత వేగంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, అక్కడకు వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా తమ ఓటును నమోదు చేసుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# జౌలా కోలూర్ గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల ప్రారంభం



**తానూర్ జులై 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం కింద తానూర్ మండలంలోని జౌలా-బి, కోలూర్ గ్రామాల్లో నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. జౌలా-బి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనంతో పాటు ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు గ్రామాల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తానూర్ మండల అభివృద్ధికి 27వ ప్యాకేజీ పనులు పూర్తైతే మండలం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ రహదారులు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, నాయకులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌లో వనమహోత్సవం. మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ




**భైంసా, జులై 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు చెందిన విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. వారికి చాక్లెట్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, కస్తూర్బా గాంధీ విద్యాలయంఉపాధ్యాయులు, 120 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ డ్రైనేజ్ సమస్య పై పర్యటన



**కొండాపూర్ మీడియా టుడే న్యూస్ జూలై 15:** ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో నాలా మళ్ళించడం వలన డ్రైనేజ్ నీళ్ళు రోజు వాడుకునే బోర్ వాటర్ లో కలిసి కలుషితమై చిన్న పిల్లలకు. పెద్దలకు జ్వరాలు , చర్మ వ్యాధులు వస్తున్నాయని అలాగే ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ వద్ద నుండి వచ్చే నాలా కూడా చిన్నదిగా ఉండటం , పూడికతీతలు తీయకపోవడం వలన ఎక్కువ డ్రైనేజ్ లేదా ఎక్కువ నీరు వచ్చిన మరియు చిన్న వర్షానికి కూడా నాలా పొంగి కాలనీలోని రోడ్ల పైకి వచ్చి ఇళ్లలోకి డ్రైనేజ్ వాటర్ చేరుతూ ప్రజలు సరిగా తిరిగే పరిస్తితి లేదని స్థానిక ప్రజలు తెలియజేయగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెళ్లి పరిశీలించారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ వారు మాట్లాడుతూ హాఫీజ్పేట్ రైల్వే స్టేషన్ వద్ద కూకట్ పల్లి వైపుగా వెళ్ళే నాలా ను ప్రేమ్ నగర్ వైపుగా మళ్ళించడం వలన ఈ నాలా మార్గంలో డ్రైనేజ్ పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో డ్రైనేజ్ నీళ్ళు నిలబడిపోయి రోజు వాడుకునే బోరెవెల్ లో కలుషితమై అందరూ జ్వరాలు , చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని, అలాగే ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ వద్ద నుండి వచ్చే నాలా కూడా చిన్నదిగా ఉండటం , పూడికతీతలు తీయకపోవడం వలన ఎక్కువ డ్రైనేజ్ లేదా ఎక్కువ నీరు వచ్చిన మరియు చిన్న వర్షానికి కూడా నాలా పొంగి కాలనీలోని రోడ్ల పైకి వచ్చి ఇళ్లలోకి డ్రైనేజ్ వాటర్ చేరుతూ ప్రజలు సరిగా తిరిగే పరిస్తితి లేదని సమస్యలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి , అలాగే సంబంధిత అధికారులతో దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించే దిశగా కృషి చేద్దామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, రామిరెడ్డి, శంకర్ ,శ్రీకాంత్, కుమార్, రహమతుల్లా, బాలాజీ,విజయ్, పరమేశ్వర్, నాగమ్మ, పార్వతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు. హరీష్ రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఒకవైపు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంస్థలను విమర్శిస్తూ మరోవైపు అదే సంస్థలతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ "హరీష్ రావు శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థలకు పాలు సరఫరా చేస్తున్నారని, 'మిల్చీ డైరీ' సంస్థకు ఆయనకు సంబంధం ఉందో లేదో ప్రజలకు స్పష్టం చేయాలి" అని డిమాండ్ చేశారు. మిల్చీ పాల సంస్థను హరీష్ రావు సతీమణి నిర్వహిస్తున్నారని, తన్నీరు శ్రీనిత పేరుతో ఆ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.హరీష్ రావుకు 24 గంటల గడువు ఇస్తున్నామని, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా మిల్చీ సంస్థతో తనకు సంబంధం ఉందో లేదో బహిరంగంగా ప్రకటించాలని సవాల్ విసిరారు.అలాగే, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంస్థలతో దొంగచాటుగా వ్యాపారం చేస్తూ, ప్రజల ముందు మాత్రం ఆంధ్ర సంస్థలను విమర్శించడం హరీష్ రావుకు అలవాటైందని ఆరోపించారు. తన మిల్చీ సంస్థ ప్రయోజనాల కోసం విజయ డైరీ, మదర్ డైరీ వంటి సంస్థలను నష్టాలపాలు చేశారని కూడా విమర్శించారు. హరీష్ రావు యాదగిరిగుట్టకు వచ్చినా, అసెంబ్లీకి వచ్చినా తనకు అభ్యంతరం లేదని, ఎక్కడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని బీర్ల అయిలయ్య తెలిపారు. "దమ్ముంటే నా సవాల్‌ను హరీష్ రావు స్వీకరించాలి" అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ద్వారా సంపాదించిన డబ్బుతోనే మిల్చీ డైరీ ఏర్పాటు చేశారని బీర్ల అయిలయ్య ఆరోపించారు.




కేటీఆర్, హరీష్ రావు ఇద్దరూ తెలంగాణ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇద్దరు నేతలకు మతి భ్రమించిందని విమర్శించారు. కేటీఆర్ పాదయాత్ర ప్రకటించగానే హరీష్ రావుకు కూడా పాదయాత్ర గుర్తుకు వచ్చిందని, కేటీఆర్‌ను రాజకీ యంగా అడ్డుకు నేందుకే హరీష్ రావు పాదయాత్ర చేపడుతున్నారని వ్యాఖ్యాని ంచారు .అదేవిధంగా, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు బయటపడతాయనే భయంతో బీజేపీతో బీఆర్ఎస్ నేతలు చీకటి ఒప్పందం చేసుకున్నారని బీర్ల అయిలయ్య ఆరోపించారు.

# సర్‌ను లైట్ తీసుకుంటే ఓటు గల్లంతే

## -కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 15 :** సర్ అనేది రాజకీయ కార్యక్రమం కాదు ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమం ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం.ఓటే లేకపోతే మీ ప్రశ్నకు ప్రజాస్వామ్య బలం ఎక్కడిదిఆ ఏముందిలే అని నిర్లక్ష్యం చేస్తే ఓటును కోల్పోతారు.యువకులారా సర్ ప్రక్రియలో పాల్గొనండి.మీ కుటుంబ సభ్యుల ఓట్లు పోకుండా చూడండిసర్ పేరుతో కొన్నిచోట్ల రాష్ట్రంలో హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందిహిందువులంతా జాగృతమై సర్ ప్రక్రియలో పాల్గొనాలి.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు.కరీంనగర్‌లో ఎన్యుమరేషన్ దరఖాస్తును నింపిన బండి సంజయ్.బీఎల్ఓ వద్దకు వెళ్లి ఫారమ్ ను అందజేసిన కేంద్ర మంత్రి.సర్ ప్రకియ పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్.కరీంనగర్ లో బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా తప్పనిసరిగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సర్ ను లైట్ తీసుకుంటే మీ ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు. సర్ ప్రక్రియను ఎవరూ లైట్ తీసుకోవద్దని కోరారు. మీ ఓటును కాపాడుకోండి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి 'అని పిలుపునిచ్చారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**తానూర్, మీడియా టుడే, జూలై 15** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సకాలంలో వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తానూర్ మండలంలోని కోలూర్, జౌల(బి) గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జౌల(బి) ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను సహితం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకే గ్రామీణ ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతి గ్రామానికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా వైద్య సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆరోగ్య ఉపకేంద్రంలోని గదులను పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గ్రామస్థులతో ముచ్చటించి ఆరోగ్య సేవలపై వారి అభిప్రాయాలను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య గౌడ్, సీహెచ్ఓ అబ్బాస్, ఏఎన్ఎం కల్పన, స్థానిక సర్పంచులు, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలి



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:** గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు ముందు వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆ తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై కనీస స్థాయిలో కూడా సమగ్ర చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. రాజకీయ ప్రజా ప్రతినిధులు వికలాంగుల సమస్యలను చట్టసభల్లో సమర్థంగా ప్రస్తావించకపోవడం వల్లే వికలాంగుల హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అనేక కీలక అంశాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. అందువల్ల వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించి, వారికి ప్రజా ప్రతినిధులకు చట్టసభల్లో అవకాశం కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను వెంటనే రూ.6,000లకు పెంచాలని, తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా--శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, వికలాంగుల హక్కుల చట్టం--2016ను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నూతన పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఒక మహిళా వికలాంగురాలికి, ఒక పురుష వికలాంగుడికి కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, రాష్ట్ర మంత్రి వర్గంలో వికలాంగులకు ప్రాతినిధ్యం ఇచ్చి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించాలని కోరారు. వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించి, అసెంబ్లీ ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేసి రాజ్యాధికారంలో వికలాంగుల వాటాను ఖరారు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గిద్దె రాజేష్ హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మంది వికలాంగులతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌ను ముట్టడిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పేర్ల సోమయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండ సైదులు యాదవ్, మున్న మధు యాదవ్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ బండ వీర మల్లయ్యనీ సన్మానించిన కొలనుపాక బీరప్ప కురుమ సంఘం

మీడియా టుడే, జూలై/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం ఆలేరు ప్రాథమిక వ్యవసాయ శాఖ డైరెక్టర్ గా గొప్ప బాధ్యత రావడంతో కురుమ సంఘం సభ్యులంతా కలిసి ఆయనను బుధవారం రోజు శాలువా కప్పి, స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. కురుమ సంఘం అధ్యక్షుడిగా కొలనుపాక కురుమ సంఘం సేవ చేశారు. ఈ సందర్భంగా బండ.వీరమల్లయ్య మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ శాఖ డైరెక్టర్ గా ఎన్నిక చేసినందుకు ఆలేరు ఆశాజ్యోతి బడుగు బలహీనవర్గాల నాయకుడు బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు మండల ప్రాంత రైతులకు సేవ చేసే భాగ్యం ప్రజా పాలన ద్వారా ఈ అవకాశం నాకు కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజు బలరాం, వగ్గు. సంపత్,పెద్ద కురుమ వగ్గు. శ్రీశైలం, వగ్గు. సోమరాజు , పరదే సతీష్, రేగు మల్లేష్, కురుమ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో గ్రీవెన్స్ డే.. బాధితులకు ఎస్పీ భరోసా

భైంసా జులై 15: మీడియా టుడే జిల్లా ప్రతినిధి




:నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో పాల్గొని భైంసా సబ్ డివిజన్ పరిధి నుంచి వచ్చిన 15 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు చట్టపరమైన సహాయం అందించాలని ఆదేశించారు. కుటుంబ వివాదాలపై షీ టీం ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించగా, కొన్ని కుటుంబాలు తిరిగి కలిశాయి. అలాగే గత గ్రీవెన్స్‌లో వచ్చిన పెండింగ్ ఫిర్యాదుల పురోగతిని సమీక్షించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# అచ్చంపేట పట్టణంలోని 18వ వార్డులో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే.

మీడియా టుడే అచ్చంపేట (జూలై 15):



అచ్చంపేట పట్టణంలోని 18 వ వార్డులో బుధవారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మార్నింగ్ వాక్కు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నాం అని అన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే లక్ష్యంతో ప్రతి వార్డులో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ప్రజల సహకారంతో అచ్చంపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లొద్ది మల్లయ్య జాతరకు అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని వినతి.

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 15):




నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన లొద్ది మల్లయ్య జాతరకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం బజరంగ్దళ్ నాయకులు అచ్చంపేట పట్టణంలోని అటవీశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు శివచంద్ర గౌడ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని, భక్తుల దర్శనార్థం అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

## ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




కోదాడ, జూలై 16 (మీడియా టుడే)-:
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ కోదాడ నియోజకవర్గ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణ సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శిల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 22 23 తేదీల్లో కోదాడలో రెండు రోజులపాటు పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని దీనికి 1000 మంది పార్టీ సభ్యులు హాజరవుతారని వారన్నారు. యొక్క క్లాసులకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, తదితర నాయకులు హాజరవుతారని వారన్నారు.నేడు దేశంలో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని వారన్నారు. ఈ యొక్క సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కోటగిరి వెంకట్ నారాయణ, జుట్టు కొండ బసవయ్య, సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, కోదాడ మండల కార్యదర్శి అల్సగాని బ్రహ్మయ్య, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు, టౌన్ కమిటీ సభ్యురాలు కుక్క డప్పు నలిని, జి మరియన్న తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యూజిడి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

## కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి



మిర్యాలగూడ, జులై 15 (మీడియా టుడే):
మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ సబ్ జైల్ రోడ్లో డ్రైనేజీ సమస్య తీవ్రతను కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ యూజిడి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ఎస్టిపి-2 ప్లాంటును త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని స్థానిక కౌన్సిలర్ స్పష్టం చేశారు. పట్టణంలోని మెయిన్ ట్రంక్ పరిధిలోకి వచ్చే 4, 5, 6, 7, 15, 16, 17, 18, 19, 20, 21, 36, 37, 38, 46, 47 వార్డులకు సంబంధించిన వడ్డెరగూడెం, బాపూజీ నగర్, రెడ్డి కాలనీ, ఇస్లాంపురం, కలాల్ వాడ, పెద్దబజార్, కుండల బజార్, కూరగాయల మార్కెట్, ముత్తిరెడ్డికుంట, సుందర్ నగర్, విద్యానగర్,హౌసింగ్ బోర్డు, ఇందిరమ్మ కాలనీ, ఈదులగూడెం ప్రాంతాలలో డ్రైనేజ్ పైపులు జామ్ అయ్యాయి. ఈ నేపథ్యంలో కొత్త పైప్‌లైన్ వేయడానికి సీసీ రోడ్డును పగలగొట్టాలని యూజీడీ అధికారులు ప్రతిపాదించారు. ఈ విషయంపై కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు. అధికారుల ప్రతిపాదనపై స్పందిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వ ఆస్తుల నష్టం జరగకుండా నివారించేందుకు సీసీ రోడ్లను పగలగొట్టకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఈ పనులను పూర్తి చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. అధికారులతో కలిసి ఆమె స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా ఏరియాలను, జామ్ అయిన డ్రైనేజీ వ్యవస్థను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నూకల కవిత మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అత్యంత కీలకమైన ఈ డ్రైనేజీ పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక వేళ ఈ పనులలో ఏవైనా సాంకేతిక లేదా జటిలమైన సమస్యలు ఎదురైతే, వాటిని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, తగిన నిధులు, అనుమతులతో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పట్టణ ప్రజలకు త్వరలోనే ఎస్టిపి 2 ప్లాంటును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి, 17వ వార్డు కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, రఫీ, పండు, రంగయ్య, యూజీడీ విభాగపు ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య నీవు ఏ స్థాయి నుంచి వచ్చావో గుర్తుకు తెచ్చుకో

## యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య



మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య ప్రెస్ మీట్లో మాట్లాడుతూ..బీర్ల ఐలయ్య నీది మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించే స్థాయి కాదు.నీవు ఏ స్థాయి నుంచి వచ్చావో ఒక్కసారి గుర్తు పెట్టుకో.నీ ప్రభుత్వం ఉందని విర్రవీగుతున్నావు. నీ అవినీతి ప్రజలందరికీ తెలుసు.కన్నెపల్లి మోటర్లను ఆన్ చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తే హరీష్ రావుపై విమర్శిస్తావా?ఆలేరులో బీర్ల ఐలయ్యను తిరగనివ్వం. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. నీ అవినీతిని అంతా బయటపెట్టి జైలుకు పంపిస్తాం. బీర్ల ఐలయ్య సర్పంచ్ కాకముందు ఆయన స్థాయి ఏమిటో గుర్తు పెట్టుకో. స్పెక్ట్రా కంపెనీ ద్వారా అవినీతికి పాల్పడి వేల కోట్ల రూపాయలు సంపాదించావు. చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ పాలు తెలంగాణలో ఏరులై పాడుతుంటే ఎందుకు మాట్లాడటం లేదు. కోకాపేటలో దొడ్డి కొమురయ్య కురుమ సంఘం భవనాన్ని ఆంధ్ర వ్యాపారులకు కట్టబెట్టిన విషయం వాస్తవం కాదని గుట్ట పాదాల వద్ద ప్రమాణ చేసి చెప్పాలి.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే హరీష్ రావు క్షమాపణ చెప్పాలి.నీ భూకబ్జా గుట్టు విప్పుతాం. చల్లూరు గుట్టలను ధ్వంసం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లాది పైసలను దండుకుంటున్నావు.ఆలేరు నియోజకవర్గంలో గుట్టలు చెరువులు మట్టిని తోడుకుంటూ కోట్లకు పడగెత్తుతున్నావు.మూడేళ్ల కాలంలో ఆలేరులో పూర్తిగా విధ్వంసం సృష్టించి అభివృద్ధిని మర్చిపోయావు.అధికారం ఉందని అభివృద్ధిని పక్కకు పెట్టి ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నావు.పెద్ద పెద్ద నాయకులను విమర్శిస్తే మంత్రి పదవి వస్తుందని ఇష్టారాజ్యంగా నోరు పారేసుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును విమర్శిస్తే సహించేది లేదు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బాహుపేట సర్పంచ్ కావిడి మహేందర్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముక్యర్ల సతీష్, సారాశి రాజేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**సీపీఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్.**

**ఎల్ నినో ప్రభావంతో అడుగంటిన జలాశయాలు - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు.**

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిది . (జూలై 15):
రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణను తక్షణమే కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని సీపీఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్.ఎమ్.డి. ఫయాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో కలిసి మాట్లాడుతూ?రాష్ట్రంపై ‘ఎల్ నినో’ ప్రభావం తీవ్రంగా ఉందని, దీనివల్ల వర్షపాతం గణనీయంగా తగ్గిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు లేక వ్యవసాయ క్షేత్రాలన్నీ బోసిపోగా చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు పూర్తిగా అడుగంటాయని పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా ప్రమాదకర స్థాయికిపడిపోతుండటంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.?రైతులను ఆదుకోవాలని నిపుణుల కమిటీ వేయాలని,?ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్పందించి, తెలంగాణను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఫయాజ్ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. “రైతులు ఇంత పెద్ద విపత్తును ఎదుర్కొంటుంటే, ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, సవాళ్లు-ప్రతిసవాళ్లతో కాలయాపన చేయడం సరికాదు” అని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే నిపుణులతో ఒక కమిటీని వేసి, రాబోయే కరువు విపత్తును ఎలా ఎదుర్కోవాలో ప్రణాళికలు సిద్ధం చేయాలని, లేనిపక్షంలో రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు, ఆకలి చావుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.?ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు ?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించనున్నట్లు ఫయాజ్ వెల్లడించారు. పాదయాత్రల అనంతరం ప్రజల వద్ద నుంచి స్వీకరించిన సమస్యలను తీసుకొని పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు ఉంటుందని తదనంతరం సెప్టెంబర్ ఒకటో తేదీన ఢిల్లీ చలో అనే నినాదంతో దేశవ్యాప్తంగా 10 లక్షల మందితో ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు?”కేంద్రంలోని మోదీ సర్కారు కేవలం కులం, మతం పేరుతో రాజకీయం




చేస్తూ దేశాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టేసింది. అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. నిరుపేదల ఇళ్లను కూల్చడంపై ఉన్న శ్రద్ధ, అర్హులకు ఇళ్లు నిర్మించి ఇవ్వడంపై ప్రభుత్వానికి లేదని ఫయాజ్, విమర్శించారు.?పరస్పర విమర్శలు, రాజకీయ దూషణలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకపోతే ప్రజలు అధికార ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.?ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ జీ, రాష్ట్ర సమితి సభ్యులు కె. కేశవ గౌడ్, జిల్లా సమితి సభ్యులు పి. కృష్ణాజీ, మర్యాద వెంకటయ్య, బాలపీర్, కొత్త రామస్వామి, గాలెన్న తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు బొల్లం మల్లయ్య యాదవ్ అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తున్నాం

**టిఆర్ఎస్ నాయకులు మల్లయ్య యాదవ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మోతే మండల కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేయడం జరిగింది.**




సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:
మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మీడియా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై చేసిన నిరాధారమైన, అనుచిత వ్యాఖ్యలను మోతె మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుని, ప్రజల చేతిలో ఘోరంగా తిరస్కరించబడిన బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్లో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు అభ్యంతరకరమైన భాషా ప్రయోగం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఉగ్రవాది నరహంతకుడు అని మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, దిగజారుడుతనానికి నిదర్శనం. అసలు మహాత్మా గాంధీ సిద్ధాంతాల గురించి మాట్లాడే కనీస నైతిక అర్హత లేదు, పదేళ్లు రాష్ట్రాన్ని నియంతలా పాలించిన బీఆర్ఎస్ కు లేదు. హామీల అమలుపై వాస్తవాలు కాంగ్రెస్ పార్టీ తాను ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే దశలవారీగా అమలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ఇప్పటికే ప్రజలకు చేరువయ్యాయి. అధిష్టానంపై ఆరోపణలు హాస్యాస్పదం ముఖ్యమంత్రి ఢిల్లీ అధిష్టానాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారనడం పచ్చి అబద్ధం. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంటుంది, అందరి నిర్ణయాలతోనే పాలన సాగుతుంది. ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన పార్టీ మాది కాదు. ఒక సామాన్యుడు ముఖ్యమంత్రి కావడాన్ని ఓర్వలేకనే ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారు ప్రజల తీర్పును అవమానించడమే శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఆయనను ముఖ్యమంత్రి కుర్చీ నుంచి దించాలి అని మాట్లాడటం తెలంగాణ ప్రజల తీర్పును అవమానించడమే. బీఆర్ఎస్ నాయకులు తమ ఓటమిని హుందాగా అంగీకరించి, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించడం నేర్చుకోవాలి. చేసిన తప్పులు, అవినీతి కుంభకోణాలను కప్పిపుచ్చు కోవడానికి ఇలాంటి చౌకబారు విమర్శలు, వ్యక్తిగత దూషణలకు దిగితే తెలంగాణ ప్రజలు మీకు మరింత గట్టి బుద్ధి చెబుతారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మల్లయ్య యాదవ్ తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలి అని మోతె మండల కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అర్వపల్లి గణేష్, మాజీ వైస్ ఎంపీపీ శివరంజన్ రెడ్డి, సిరికొండ సర్పంచ్ బొర్రా వెంకటేష్, బుర్కచర్ల సర్పంచ్ కవిత రవి, ఉప సర్పంచ్ సిద్ధార్ద్, తుమ్మెటి అశోక్, నిమ్మరబోయిన గోపి, శ్యామ్ సుందర్ రెడ్డి, గడ్డం రాం రెడ్డి, బొడ్డు నర్సయ్య, బొర్రా మధుసూదన్, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 15 :**
వేల్పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతే గ్రామంలో సాయంకాల క్రీడలను గ్రామ సర్పంచ్ డొల్ల రమేష్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాల ముగిసిన తర్వాత సాయంకాలం విద్యార్థులకు క్రీడల్లో మంచి ప్రామిణ్యం పొందడానికి గ్రామ సర్పంచ్ క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో క్రీడలలో మండల స్థాయిలో మంచి ఆటను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి మరియు జాతి స్థాయిలో మంచి పేరు సంపాదించుకోవాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రత్నయ్య, వెంకట నరసయ్య, శ్రావణ శ్రీ, నవనీత, ఫిజికల్ డైరెక్టర్ మంచిర్యాల సురేష్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



**భైంసా జులై 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తిచేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం భైంసా పట్టణంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ఫారాల పంపిణీ, సేకరణ, ఆన్‌లైన్ నమోదు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించిన కలెక్టర్, అనంతరం నిర్మల్ పట్టణంలోని 24వ వార్డులో కూడా ఎస్ఐఆర్ పనులను తనిఖీ చేశారు. బీఎల్ఓ యాప్ పనితీరు, ఆన్‌లైన్ నమోదు పురోగతిని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ఫారాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. స్థానిక ఓటర్లతో మాట్లాడిన కలెక్టర్, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి వెంటనే బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసీల్దార్లు శశిభూషణ్, రాజు, ఎంపీడీవో నీరజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన సర్పంచ్.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 15):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని ఎంపీపీఎస్ బోల్గట్ పల్లి పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి చూపించండి మంజూరు కాబడిన ప్రీ ప్రైమరీ పాఠశాలను బుధవారం గ్రామ సర్పంచ్ పార్వతీ గోపాల్ నాయక్,మండల విద్యాధికారి శ్రీనివాసమూర్తి చే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతు పాఠశాలల బలోపేతానికి పూర్వ ప్రాథమిక పాఠశాలలో పునాది కావాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్న ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులను ఇక్కడికి పంపేలా గ్రామస్తులు సర్పంచ్ సహకరించాలని కోరారు. అకాడమీ ఇన్స్ట్రక్టర్ ఆయాలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాలలలో విద్యార్థుల ప్రగతిని రికార్డులను పరిశీలించి. మధ్యాహ్నం భోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు శారద, ఉపాధ్యాయులు భాస్కర్, భవాని ,శివ మరియు అంగన్వాడి ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో నాయకత్వ మార్పునకు గళం

**- పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని నేతల డిమాండ్**



**మీడియా టుడే జూలై 15 సారంగాపూర్:**
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని మార్చాలని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారి మనోభావాలను వెల్లడించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. పార్టీ పదవికి దరఖాస్తు చేసుకుని వ్యక్తి కొత్తపెల్లి మాధవరావు నీ నియమించడం ఏమిటని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నిజమైన కార్యకర్తలకు, నిబద్ధత కలిగిన నేతలకు గుర్తింపునిస్తూ, తక్షణమే నాయకత్వ మార్పుపై దృష్టి సారించాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నరసయ్య, పోతా రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు రాజ్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దశరథ రాజేశ్వర్, ఏనుగు ముత్యం రెడ్డి, భీమారెడ్డి, మధుకర్, నవీన్ రెడ్డి, తో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అద్దె వాహనాల కార్లతో ర్యాలీ

## యజమానుల ఆందోళన



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిది (జులై 15):

నెలవారీ అద్దె పెంచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని,జీవన వ్యయం, డీజిల్ ధరలు పెరిగినా అద్దె మాత్రం పెరగలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని, జిల్లా అద్దె వాహనాల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అద్దె ప్రాతిపదికన వాహనాలు నడుపుతున్న యజమానుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా అద్దె వాహనాల సంఘం ఆధ్వర్యంలో తమ కార్ల తో ర్యాలీ నిర్వహించి,భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న అద్దె ప్రాతిపదికన పనిచేస్తున్న కార్ల యజమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వాహన యజమానులు, డ్రైవర్లు, సంఘం నాయకులు నిరసనలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అద్దె వాహనాల సంఘం అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ శాఖలకు అద్దెకు వాహనాలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో కీలక భాగస్వాములుగా పనిచేస్తున్నప్పటికీ తమ సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా నెలవారీ అద్దెను ప్రభుత్వం పెంచలేదని, అదే సమయంలో డీజిల్ ధరలు, వాహనాల విడిభాగాల ధరలు, టైర్ల ధరలు, ఇంజిన్ ఆయిల్, బీమా ప్రీమియంలు, ఫిట్‌నెస్ ఫీజులు, రోడ్ ట్యాక్స్, డ్రైవర్ల వేతనాలు, వాహనాల మరమ్మతుల ఖర్చులు విపరీతంగా పెరిగాయని ఆయన తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం చెల్లిస్తున్న పాత అద్దెతో వాహనాలను నడపడం అసాధ్యంగా మారిందని, అనేక మంది వాహన యజమానులు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుంచి తీసుకున్న రుణాల వాయిదాలు సకాలంలో చెల్లించలేక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారనికుటుంబ పోషణ కూడా భారంగా మారిందని, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతర కుటుంబ అవసరాలు తీర్చుకోవడం కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ శాఖలకు వాహనాలు అందించడంలో ఎప్పుడూ వెనుకడుగు వేయలేదని, అధికారులు పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు, ఎన్నికలు, విపత్తుల సమయంలో రాత్రింబవళ్లు సేవలందిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తమ దయనీయ పరిస్థితిని అర్థం చేసుకుని నెలవారీ అద్దెను ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పెంచాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులో బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించి వేలాది మంది వాహన యజమానుల కుటుంబాల్లో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అద్దె వాహనాలు అందిస్తున్న యజమానులు నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అద్దె రేట్లు ప్రస్తుత పరిస్థితులకు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరుగుతున్న నిర్వహణ వ్యయంతో వాహనాలను నడపడం భారంగా మారిందని తెలిపారు.అధికారుల పర్యటనలు, వైద్య, విద్య, రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, పోలీస్, ఎన్నికలు తదితర అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో అద్దె వాహనాలే ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం సేవలను వినియోగించుకుంటున్నప్పటికీ వాహన యజమానుల సమస్యల పరిష్కారంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.అద్దె రేట్లను వెంటనే పెంచడంతో పాటు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, వాహనాల నిర్వహణ వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జీవో జారీ చేయాలని, ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల విధానంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే జిల్లా స్థాయిలో ప్రారంభమైన ఉద్యమాన్నిరాష్ట్రవ్యాప్తంగా విస్తరించి మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వాహన యజమానులు చేతుల్లో స్టీరింగ్ మీదనుంచే తమ సమస్యలను నినాదాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అద్దె రేట్లు పెంచాలి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి, "వాహన యజమానులను ఆదుకోవాలి, జై డ్రైవర్ అన్న, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి అంటూ నినాదాలు చేశారు.ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై త్వరగా స్పందించి సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రహమాన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్ ,అద్దె వాహనాల సంఘం నాయకులు బాలరాజ్ గౌడ్, నరేందర్ , రామకృష్ణ, శ్రీధర్, అశోక్, సందీప్, కాశీ, కురుమూర్తి, వినోద్ , శంకర్ వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అద్దె వాహనాల యజమానులు, డ్రైవర్లు, సభ్యులు, జిల్లాలోని పలు మండలాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని సంఘం నాయకులు స్పష్టం చేశారు.

# గీతంలో ఇండస్ట్రియల్ ఫార్మసీ

## ఎం.ఫార్మ్. కోర్సు 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 16 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ ఫార్మసీ 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్. కోర్సును ప్రారంభించడానికి భారత ఫార్మసీ కౌన్సిల్ (పీసీఐ) ఆమోదించింది. దీనితో పోస్టు గ్రాడ్యుయేట్ విద్య మరింత బలోపేతం కావడంతో పాటు, ఫార్మసీ వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి అవకాశాలు కూడా విస్తరిస్తున్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ చేర్పుతో, స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాలుగేళ్ల బి.ఫార్మ్ కోర్సుతో పాటు ఇండస్ట్రియల్ ఫార్మసీ, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మాస్యూటిక్స్ అనే మూడు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోందని తెలియజేశారు. ఈ కొత్త కోర్సు, ఫార్మాస్యూటికల్ తయారీ, నాణ్యత హామీ, నియంత్రణ వ్యవహారాలు, పారిశ్రామిక పరిశోధన రంగాలలో విద్యార్థులకు ఉన్నత పరిజ్ఞానం, పరిశ్రమ-ఆధారిత నైపుణ్యాలను అందించేలా రూపొందించామన్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాణ్యమైన విద్య, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా తన విద్యాపరమైన ఖ్యాతిని నిరంతరం బలోపేతం చేసుకుంటోందని తెలిపారు. తన విద్యాపరమైన స్థాయిని మరింత పటిష్టం చేస్తూ, ఈ స్కూల్ ఎన్ఐఆర్ఎఫ్ 2025 ర్యాంకింగ్స్ లో ఫార్మసీ విభాగంలో 33వ ర్యాంకును పొందిందన్నారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ గా తన నేతృత్వంలో, ఈ స్కూల్ అనేక ముఖ్యమైన మైలురాళ్లను సాధించినట్టు ప్రొఫెసర్ శివకుమార్ తెలియజేశారు. అధ్యాపక బృందం పరిశోధన, ఆవిష్కరణ, ఫార్మసీ విద్యలో వారి నైపుణ్యానికి గాను ప్రతిష్టాత్మక అవార్డులు, పేటెంట్లు, జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులను కూడా అందుకున్నట్టు ఆయన వివరించారు. ఫార్మసీ స్కూల్ ఔషధ ఆవిష్కరణ, న్యూరోడీజెనరేటివ్, క్యాన్సర్ చికిత్సలు, అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు, నానోథెరనోస్టిక్స్, త్రీడీ ప్రింటింగ్, సస్టెయిన్డ్-రిలీజ్ ఫార్ములేషన్స్ వంటి రంగాలలో గణనీయమైన కృషి చేసి, ఒక శక్తివంతమైన పరిశోధనా కేంద్రంగా కూడా ఆవిర్భవించిందన్నారు. అధిక ప్రభావం చూపే జర్నల్స్ లో ఈ స్కూల్ ప్రచురణల రికార్డు నిరంతరం పెరుగుతూ ఉండటం, అత్యాధునిక ఫార్మాస్యూటికల్ పరిశోధన, ప్రపంచ విద్యా నైపుణ్యం పట్ల తమ సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రొఫెసర్ శివకుమార్ వివరించారు. ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్ కోర్సును ప్రవేశపెట్టడం అనేది, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ యొక్క మారుతున్న అవసరాలను తీరుస్తూనే, పరిశోధన, ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణకు దోహదపడే అత్యంత నైపుణ్యం గల ఫార్మసీ నిపుణులను తయారు చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం హెచ్ టిటిపిఎస్:// డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. గీతం. ఎడ్యు / హైదరాబాద్/గీతం- ఆఫ్- ఫార్మసీ ని సందర్శించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# ఎస్ఎఫ్ఎస్ మిషనరీ హైస్కూల్ గోడౌన్ ముందు పిడిఎస్ యు ధర్నా

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి.**

**-పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మణ్ డిమాండ్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
ఖమ్మం నగరం బల్లేపల్లి ప్రాంతంలో ఎస్ ఎఫ్ ఎస్ మిషనరీ హై స్కూల్ లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు,యూనిఫార్మ్ అమ్ముతున్న పాఠశాల పుస్తకాల గోడౌన్ ముందు ధర్నా నిర్వహించిన పిడిఎస్ యు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు తిప్పారపు.లక్ష్మణ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో బల్లేపల్లి ఏరియా నడిబొడ్డున ఉన్న ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి. మిషనరీ స్కూల్లో పుస్తకాలు మరియు యూనిఫార్మ్ అధిక ధరల్లో అమ్ముతూ. పాఠశాల పుస్తకాల మీద మిషనరీ స్కూల్ లోగోలు వేసి విద్యార్థులకు అమ్ముతున్నారు. అక్కడ చదువుతున్న విద్యార్థులను యూనిఫార్మ్ మా దగ్గరే తీసుకోవాలని అక్కడకు అడ్మిషన్ కోసం వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను చెబుతూ వారి దగ్గరే యూనిఫార్మ్ కొనేటట్టు చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేలకి వేల రూపాయలు పుస్తకాల కోసమే వసూలు చేస్తున్నారని వారి పిడిఎస్ యు విద్యార్థి సంఘంగా గోడౌన్ ముందు ధర్నా నిర్వహిస్తున్నప్పుడు ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా ఖమ్మం జిల్లాలో ఏదైతే ప్రైవేటు విద్యాసంస్థల్లో మిషనరీ పేరుతో నడుస్తున్న విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా పాఠ్యపుస్తకాలను యూనిఫామ్స్ ను అమ్ముతున్న స్కూల్ లపై అధికారుల పర్యవేక్షణ పెట్టి గుర్తించి వాటిపైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని పుస్తకాల అమ్ముతున్న గోడౌన్స్ ని అధికారులు సీజ్ చేయాలనేది ఈ సందర్భంగా పిడిఎస్యు డిమాండ్ చేస్తూ తక్షణమే ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ పై తగు చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి సాదిక్, జిల్లా నాయకులు హరిచంద్ర ప్రసాద్, సుశాంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.విప్లవ అభినందనలతో టి.లక్ష్మణ్ ౹ాణూఖ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మాసాయిపేటలో

# వివిధ చట్టాల గురించి తెలియచేసిన పారాలీగల్ అడ్వకేట్లు

**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో బుధవారం రోజు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ సమావేశానికి అధ్యక్షునిగా వహించి సమావేశం జరిపించినారు. ఈ సమావేశంలో పార లీగల్ అడ్వకేట్లు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు హాజరై చట్టాల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 తెలియజేస్తూ వివిధ చట్టాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు,ఆశా వర్కర్లు, మరియు డాక్టర్ హాజరైనారు. అనంతరం భువనగిరి మున్సిపాలిటీ రాయిగిరి బస్ స్టాప్ వద్ద కరపత్రాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ యొక్క ఉద్దేశం బ్యానర్ తో చూపించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ అడ్వకేట్లు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిఎల్వీ విజయలక్ష్మి, మూలాన, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం సర్పంచ్ మమత సతీష్ గౌడ్

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై 15:




ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం రోజు మండల కేంద్రంలో నీ , టిజి ఆర్ఎస్ జెసి,కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థినిలకు స్కూలు యూనిఫాం లను ఆయా పాఠశాల ప్రిన్సిపల్స్ తమ్మీ దిలీప్ కుమార్, స్వప్న లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వ బడులలో కనీస సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా సన్న బియ్యం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, గురుకులాల్లో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారం తో గురుకులాల్లో మెరుగైన వసతులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగం పెంచాలి

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 15:



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డి ఈ ఈ చంద్ర శేఖర్ అన్నారు. బుధవారంరోజు కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ బిల్లుల వివరాలను , ఇసుక, మొరం లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి ఉదయ ఆంజనేయులు, వార్డు సభ్యులు అందే అరుణ్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా బాలు యాదవ్

### - ఎమ్మెల్యే యెన్నంను కలిసిన అధికారులు

మహబూబ్‌నగర్. జూలై15(మీడియా టుడే):-



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీఓ) మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా బాలు యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా టీజీఓ అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్‌ను అభినందించారు. గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని, అలాగే టీజీఓ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఎంపిడిఓ కరుణ శ్రీ, టీజీఓ ఉపాధ్యక్షులు తాహెర్, శామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, రమేష్, నర్సింహా రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి విజ్ఞాన మంథన్ పరీక్ష కరపత్రం ఆవిష్కరించిన -జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి

మహబూబ్‌నగర్. మీడియాటుడే, జూలై(15):-




మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యార్థి విజ్ఞాన మంథన్(వివిఎం) పరీక్ష కరపత్రాలను ఆవిష్కరించారు. భారతదేశ వ్యాప్తంగా జరిగే అతిపెద్ద ఆన్లైన్ సైన్స్ పరీక్ష . ఇందులో పాఠశాల , జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల లో పోటీలు ఉంటాయి. ఆరవ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వెబ్సైట్ జబ్ఏ.శీతీస్త.అఅ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గెలుపొందిన వారికి భాస్కర స్కాలర్షిప్ మరియు సృజన ఇంటెన్షిప్, క్యాష్ ప్రైస్ లతోపాటు ఎన్నో సైన్స్ ప్రయోగశాలల సందర్శించే అవకాశం ఉంటుంది. భారతీయ శాస్త్రవేత్త పై ప్రశ్నలు మరియు ప్రస్తుత అంశాలపై పోటీ ఉంటుంది.విద్యార్థులలో నిక్షిప్తమై ఉన్న శాస్త్రీయ దృక్పథం సృజనాత్మకత పరిశోధన సామర్థ్యాలను వెలికి తీసి వాటిని మరింత మెరుగుపరిచేందుకు ఈ వివిఎం విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు ఆంజనేయులు జిల్లా కోఆర్డినేటర్ 8 9 1 9 0 9 6 7 0 3.మరియు జిల్లా సైన్స్ అధికారి 9177790051 ను సంప్రదించవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీ షంషీర్ , కెలాం ల్యాబ్ వ్యవస్థాపకులు శ్రీధర్,కెలాం ల్యాబ్ అధ్యక్షుడు జనార్దన్, నర్సప్ప, కరుణాకర్, ఆంజనేయులు అనురాధ, రవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ మృతికి కల్వకుర్తి కోర్టు న్యాయవాదులు సంతాపం

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 15



సీనియర్ క్రిమినల్ న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ మృతికి సంతాప సూచికంగా కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్ట్ ఆవరణలో రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం కోర్టుకు అందించిన సేవలను న్యాయవాదులు కొనియాడారు. వృత్తి ధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించి, ఎంతోమంది నిరుపేదల మన్ననలు పొందారని న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి వెంకట్ గౌడ్ , అమరేందర్, సి .కృష్ణయ్య, వెంకటరమణ, నాగరాజు, జంగయ్య, జయంత్ కుమార్, ప్రశాంత్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటిలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం



మీడియా టుడే నిర్మల్ జూలై 15, 2026

బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఐఐఐటి) విద్యార్థుల సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. బుధవారం ఆయన వర్సిటీని సందర్శించి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాంపస్‌లో విద్యార్థులకు నిరంతర విద్యుత్, సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. ఏ విద్యార్థి చదువు మధ్యలో ఆపేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, చదువు పూర్తయిన వెంటనే ఉపాధి అవకాశాలు లభించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వర్సిటీలో అడ్మిషన్ల ప్రక్రియ, విద్యాబోధన తీరుపై ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ..విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యా ప్రమాణాలను పెంచేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్సిటీ అభివృద్ధి, వసతుల గురించి చైర్మన్‌కు వివరించారు.అనంతరం చైర్మన్ ను, కమిషన్ సభ్యులను అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కుస్రం నీలాదేవి, వైస్ ఛాన్సలర్ గోవర్ధన్, భైంసా ఏఎస్పీ సాయికిరణ్, డీఎస్పీ వెంకట రామయ్య, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ అజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలై 18న ఛలో యువ సంగ్రామ సదస్సు

### పటాన్ చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు - మోసాలకు చిరునామా కాంగ్రెస్

### నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం - నిరుద్యోగులు నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

### ఎస్ ఐ ఆర్ అంశంలో అప్రమత్తంగా ఉండండి..- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 16 : ఎన్నికల ముందు యువజన ప్రకటనలో (నిరుద్యోగ డిక్లరేషన్) నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్ చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా..నేటికీ యువజన సంక్షేమంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతను, రైతులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని పేర్కొంటూ, ఈ యువజన సమావేశం ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, నియామకాలలో జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుండి ఐదు వేల మంది యువత సదస్సుకు హాజరు కాబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**సర్ పై అప్రమత్తంగా ఉండండి..**

ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అంశంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు నింపని అర్హులైన ప్రతి ఓటర్ని కలిసి.. దరఖాస్తులు నింపేలా చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఎస్ ఐ ఆర్ అంశంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు అభివృద్ధికి ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్వే ప్రక్రియలు ఎలాంటి తప్పులకు తావు లేకుండా పక్కాగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 15:

సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం ? గణపురం మండలం, గణపురం శివారులో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సర్వేయర్లు సర్వే చేస్తున్న తీరును,రికార్డుల నమోదును ఆయన నిశితంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా సర్వే సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన రోవర్ పరికరం ద్వారా భూములను సర్వే చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతను ఉపయోగించి అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా సరిహద్దులను పక్కాగా గుర్తించి హద్దులు వేయాలని సూచించారు. సర్వే నిర్వహణ పట్ల ప్రజలకు?సరిహద్దు వివాదాలు పరిష్కారం అవుతాయని తెలిపారు.భూ రీ-సర్వే ద్వారా రైతులకు తమ భూములపై హక్కులు లభిస్తాయని, భవిష్యత్తులో సరిహద్దు వివాదాలు తలెత్తకుండా ఈ ప్రక్రియ దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.? సర్వే ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా జరగాలని సూచించారు.ప్రతి రైతు భూమి వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మండలంలోభూరీ-సర్వేప్రక్రియకు రైతులు సహకరించాలని, సరిహద్దు ఉన్న రైతులు కూడా ఎపాల్గొనాలని తెలిపారు. ?ఈ తనిఖీ రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,తహశీ ల్దార్ రాజేశ్వరరావు,మండల సర్వేయర్ తిరుపతి, లైసెన్సడ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 15 న్యూస్,సోలింగ్/కవరేజ్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ సంబంధించిన యువకులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్కల కామేష్ రెడ్డి గారు మరియు అవినాష్ గార్ల ఆధ్వర్యంలో గౌరవ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ :- కెసిఆర్ గారి నాయకత్వంలో కేటీఆర్ గారి వెనకాల నడవాలనే ఉద్దేశంతో అక్షయ్ గౌడ్, రాజు, కార్తీక్, మధు, ప్రణీత్, పల్లె కార్తిక్ గౌడ్, సూర్య చరణ్, వెంకీ, రోహిత్, ఎం ఆనంద్, గని, సాత్విక్, కార్తీక్, చరణ్, అఖిలేష్, విజయ్, శివ, రసూల్, చోటా, శివ, జగదీష్, ఆదిత్య, అన్వేష్, మందీప్, శ్రావణ్, దావీద్, శివ అందరు కూడా వారి వెనకాల ఉన్న టీంతో సహా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. యువతకైనా, రైతులకైనా మరియు మహిళల కైనా, తెలంగాణ రాష్ట్రానికైనా ఎవరికైనా కూడా కెసిఆర్ గారి నాయకత్వమే శ్రీరామరక్ష అని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో కేటీఆర్ గారి పాత్ర కీలకమని అన్నారు..ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ గార్ల ఉద్యోగులను ఉడగొట్టి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి రాగానే కేసీఆర్ గారు ఇచ్చిన నోటిఫికేషన్ల తోనే ఉద్యోగాలు నింపి వాటినే డబ్బా కొట్టుకుంటున్నాడని, నిజానికి వాళ్ళు ఇచ్చింది 10 వేల ఉద్యోగాలే అన్నారు..ఫీజు రియంబర్స్ మెంట్ ఫండ్ రిలీజ్ చేయకుండా కాలయాపన చేస్తూ ఈ పతకాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో దీప్ లాల్ చవాన్, బీరప్ప, సిద్దాల అంజయ్య, సునీతా బాల్రాజ్, మాధవి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్రాజ్, లక్ష్మణ్, లత శేఖర్, చరణ్, సాయి, బిఆర్ఎస్వి స్టేట్ సెక్రటరీ షేర్ రామన్ తదితరులు పాల్గొన్నారు..



# జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు జిల్లా జూలై15(మీడియా టుడే)

2027–28 విద్యాసంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయాల్లో(జెఎన్వీ–2027) 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభమయ్యాయి. ఈ ప్రక్రియకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ను మామ్నూర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ (ఇన్‌చార్జ్) ప్రవీణ్ కుమార్ ఎస్ విడుదల చేశారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ 31.07.2026. ప్రవేశ పరీక్షను 28.11.2026 న నిర్వహించనున్నారు. అర్హతలు:విద్యార్థులు 01.05.2015 మరియు 31.07.2017 మధ్య జన్మించి ఉండాలి (ఈ రెండు తేదీలు కూడా వర్తిస్తాయి).అభ్యర్థి ప్రస్తుత విద్యాసంవత్సరం (2026–27) లో అదే జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతుండాలి.ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల నుండి 3, 4 తరగతులు పూర్తిగా చదివి ఉత్తీర్ణులై ఉండాలి.రిజర్వేషన్ల వివరాలు:మొత్తం సీట్లలో 75 శాతం గ్రామీణ ప్రాంత (రూరల్ ) విద్యార్థులకు, 25 శాతం పట్టణ ప్రాంత (అర్బన్ ) విద్యార్థులకు కేటాయించబడుతుంది.విద్యార్థి 3, 4, 5 తరగతులలో ఏ ఒక్క రోజైనా పట్టణ ప్రాంత పాఠశాలలో చదివితే వారిని అర్బన్ అభ్యర్థిగానే పరిగణిస్తారు. గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో చదివిన వారిని రూరల్ అభ్యర్థులుగా గుర్తిస్తారు.ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగులు మరియు బాలికలకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి.దరఖాస్తు విధానం:అర్హత గల విద్యార్థులు నవోదయ విద్యాలయ అధికారిక వెబ్‌సైట్ [illegible] ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు.

## ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో కృష్ణవేణి

ములుగు జిల్లా జులై15(మీడియా టుడే)



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను, బండారుపల్లి పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి బుధవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయభాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ సతీష్ , ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ సతీష్, మెప్మా ఏడీఎంసీ వహీదా తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రహరి గోడను నిర్మించాలి

**ఆత్మకూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా**

**ఉన్న పాఠశాలల ప్రహరీ గోడను పూర్తి చేయాలి**

**సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్ వేముల బిక్షం**



**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు.బుధవారం రోజున మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ ఆత్మకూరు,కూరెళ్ల గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు నేటికీ ప్రహరీ గోడను నిర్మించలేదని వెంటనే నిర్మించాలని కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ ఆల్ ఉన్నది కానీ పూర్తి కాలేదు దానిని పూర్తి చేయాలి.ఉన్నత పాఠశాలలో వర్షం వస్తే నీరు బయటికి పోకుండా గ్రౌండ్లో నిలిచిపోతుంది.అందుకని గ్రౌండ్లో నుంచి నీరు బయటికి పోయేటట్టు మరమ్మతులు చేయాలి.కూరెళ్ళ పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్న వాటికి డోర్లు లేవు.మంచినీటి సమస్య ఉన్నది.ఫిల్టర్ వాటర్ దానిని బాగు చేయాలి.అదేవిధంగా పాఠశాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు వెంటనే ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ యూనిఫామ్స్ ఇవ్వలేదని వెంటనే విద్యార్థులందరికీ యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో రాత్రి సమయాల్లో ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి స్కూళ్ల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాసమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, హనుమంతుల రమేష్, తుమ్మలగూడెం యాదయ్య, మరిపెల్లి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల డేంజర్ జోన్ లో భూ సేకరణ విచారణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలి!

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి మీడియా టుడే జూలై 15 :



తాడిచర్ల డేంజర్ జోన్‌లో భూ సేకరణ విచారణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుండి డేంజర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్రతి ఇంటిని తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. నిర్వాసితుల విచారణ కోసం ఐదు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టీమ్‌కు నాయబ్ తహసీల్దార్ పర్యవేక్షణ ఉంటుందని,గిర్దావర్, సీనియర్ లేదా జూనియర్ అసిస్టెంట్, పంచాయతి కార్యదర్శి,గ్రామ పాలన అధికారి, జెన్కో ఏఈలు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ఎలాంటి వత్తిళ్లు, పైరవీలు లేకుండా విచారణను నిష్పక్షపాతంగానిర్వహించాలని సూచించారు.డేంజర్ జోన్‌లోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి చెక్‌లిస్ట్ ప్రకారం కుటుంబ వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ప్రతిరోజు పూర్తి చేసిన ఫారాలను కాటారం ఆర్డిఓకార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, డిపిఓ శ్రీలత, కాటారం ఆర్డిఓ రవీందర్, విద్యుత్ శాఖ డీఈలు పాపిరెడ్డి, జగదీష్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, మల్హర్ తహసీల్దార్ రవికుమార్, సర్వే టీము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి: BLAలకు సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు ఆదేశం




**మీడియా టుడే జెడి మల్లంపల్లి జూలై 15**

: తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సర్వే (ూ×=) ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు బూత్ లెవల్ ఏజెంట్లకు (దీూూలు) సూచించారు.ుధవారం మల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు బీఎల్ఏలతో సమావేశమై సర్వే పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి ఓటరు వివరాల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24, 2026లోపు ూ×= ప్రక్రియను పూర్తి చేసి గ్రామంలో ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన బీఎల్ఏలకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దీూూలు జక్కుల రాజేందర్, సుమన్, బద్రి, అంగన్‌వాడీ టీచర్ మేకల ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలి

**అదనపు కలెక్టర్ సి.హెచ్ మహేందర్ జి.**



**ములుగు జిల్లా జులై15(మీడియా టుడే)**

ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపేలా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సి.హెచ్ మహేందర్ జి. ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటి పారుదల శాఖ, వ్యవసాయ, ఉద్యాన, భూగర్భ జల వనరుల శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. . ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల గురించి రైతులకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వివరించి చెప్పాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎంత వరి పంట సాగు చేశారు?. ఇతర పంటల సాగు ఎంత చేశారని ఒక నివేదిక తయారు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి వనరుల ద్వారా గతేడాది ఎన్ని ఎకరాల్లో వరి సాగు చేశారు?. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయా సాగునీటి వనరుల చివరి డిస్ట్రిబ్యూటర్ వరకు నీళ్లు అందుతాయా?. లేదా అని అంచనా వేసుకొని రైతులకు క్లుప్తంగా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే భూ గర్భ జల వనరుల శాఖ ఇచ్చిన నివేదికలు ఆశించిన స్థాయిలో లేవని, పంటల మార్పిడి అవశ్యకత ఎంతైనా అవసరం అనే విషయం జిల్లా రైతాంగానికి అర్థం అయ్యేలా అధికారులు తెలియ చెప్పాలన్నారు. ఆయిల్ ఫామ్ అంటే కేవలం ఉద్యాన శాఖ కు సంబంధించినదే అని ఏ ఈ వో లు నిర్లక్ష్యం చేయకుండా ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం అని రైతులు తెలుసుకునే విధంగా అధికారులు ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులతో ఇతర రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇక నుంచి ప్రతీ వారం వ్యవసాయ శాఖ అధికారుల డ్యూటీ చార్ట్ నివేదిక ను తనకు పంపించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మండలాల వారీగా వర్షపాతం, గతేడాది ఇదే సమయంలో సాగు చేసిన పంటల విస్తీర్ణం, ప్రస్తుతం సాగు విస్తీర్ణం ఎంత ? వచ్చే వారం పది రోజుల తర్వాత వాతావరణ పరిస్థితులు గురించి అదనపు కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ బిక్షపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, నీటి పారుదల శాఖ అప్పల నాయుడు, ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, ఎస్ ఓ లాల్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఏ వోలు, ఏ ఈ వో లు, ఉద్యాన శాఖ మండల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌లో రాజకీయ పార్టీల ఏజెంట్లు క్రియాశీలక పాత్ర పోషించాలి

**డిజిటలైజేషన్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**



**ములుగు జిల్లా జులై15(మీడియా టుడే)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి అన్నారు.బుధవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల నమోదు అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు కేవలం వారం రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలను చైతన్యపరుస్తూ, వార్డు వారీగా బీఎల్ఏలు, బీఎల్‌వోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ములుగు మున్సిపాలిటీ, గోవిందరావుపేట మండలం పసర గ్రామం, ఏటూరునాగారం మండలం ఏటూరునాగారం గ్రామం, మంగపేట మండలం కమలాపూర్ గ్రామ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు మరింత చొరవ చూపి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించడం, వాటిని సంబంధిత బీఎల్‌వోలకు అందజేయడం ద్వారా నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఏఈఆర్‌వో, తహసీల్దార్ విజయభాస్కర్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సమాజాన్ని కించపరిచే వాఖ్యలు చేస్తే సహించేది లేదు

**ఈశ్వరమ్మపై యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ శివ చరణ్ రెడ్డి అనుచిత వాఖ్యలు చేశాడంటూ మండిపడ్డ యాదవ సంఘం నాయకులు**

**జక్కిడి శివచరణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 15 :**

తంగళ్లపల్లి మండల కేంద్రంలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపిన యాదవ సంఘం నాయకులు. జక్కిడి శివ చరణ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యాదవ సంఘం నేతల యత్నం... అడ్డుకున్న పోలీసులు అనంతరం తంగళ్లపల్లి మండల యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవ సమాజానికి చెందిన ఈశ్వరమ్మపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన నాయకులు ఈ వ్యాఖ్యలు యాదవుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు యాదవ సమాజాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు కాంగ్రెస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ ఈశ్వర్మపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాలతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు యాదవ సమాజం గౌరవాన్ని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించ్చారు యాదవులు అంటే ఎందుకు అంత చిన్నచూపు అని అన్నారు ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేయకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించిన యాదవ సంఘం నాయకులుఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు మోతె మహేష్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, సహాయ కార్యదర్శి చెన్నవేణి తిరుపతి,ప్రచార కార్యదర్శులు లచ్చయ్య, కొమురయ్య, శ్రీధర్, గంగాధర్, శ్రీశైలం, రంగయ్య, మహేష్,రంజిత్, పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యం

**ఏటూరునాగారంలో వేగవంతంగా సార్ ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ**



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూలై15(మీడియా టుడే)**

మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏటూరునాగారంలోని ఓడవాడ 45వ బూత్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది.బూత్ లెవెల్ అధికారి అంగన్‌వాడీ టీచర్ లలిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు లు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 100 శాతం ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రతి అర్హ ఓటరు సహకరించాలని కోరారు. ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్కరూ సార్ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సార్ ఎన్యుమరేషన్ ఫారాలను నింపించి సంబంధిత అధికారులకు అందజేశారు. దీంతో బూత్ పరిధిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్‌పర్సన్ కర్ల అరుణ, ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బి ఎల్ ఏ .కే. రంజిత్, బి ఎల్ ఎ.సూపర్‌వైజర్ గంపల శివకుమార్, బి ఎల్ ఎ లు. దుర్గం దుర్గారావు, కంకనల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ దొంగల ముఠా అరెస్ట్

**18 చోరీలు చేసినట్లు ఒప్పుకున్న నిందితులు - 312 కిలోల కాపర్ వైర్, ఆటో స్వాధీనం**



**మీడియా టుడే, ఏటూరునాగారం, జూలై 15:**

వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్‌ను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను ఏటూరునాగారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు 312 కిలోల ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్‌తో పాటు దొంగతనాలకు వినియోగించిన ఆటో, కటింగ్ ప్లేయర్లు, పానాలు తదితర పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు.ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ బట్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా ఐటీడీఏ కార్యాలయం ఎదుట అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి తనిఖీ చేయగా భారీ మొత్తంలో కాపర్ వైర్ లభ్యమైంది. ఆటోలో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్ వైర్ దొంగిలిస్తున్నట్లు అంగీకరించారు.విచారణలో నిందితులు ములుగు జిల్లాలో 14, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4 చొప్పున మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని ఏఎస్పీ తెలిపారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర

# పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**

- మహిళా బాధితులు పోలీస్ అక్క తో సమస్యలు చెప్పుకోవచ్చు. మహిళలకు, బాలికలకు మెరుగైన సహకారం అందించడానికే పోలీస్ అక్క విన్నూత్న కార్యక్రమం.. సూర్యాపేట జిల్లా పోలీస్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి.పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీసుల, జిల్లా షీ టీం పోలీసుల అధ్వర్యంలో మండల పరిధిలోని బాలెంల గ్రామ సమీపంలో గల తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయం నందు పోలీస్ అక్క అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి మహిళల, బాలికల భద్రతలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, రక్షణ చట్టాల గురించి, పోలీసు అక్క సేవలను గురించి వివరించారు. అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వేధింపులకు గురవుతున్న బాలికలు మహిళలకు మెరుగైన సహాయ సహకారాలు అందించడం మెరుగైన భద్రత కల్పించడం పోలీసు అక్క ముఖ్య ఉద్దేశ్యం అని దీని కోసమే రాష్ట్ర పోలీస్ శాఖ ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక మహిళా పోలీస్ అధికారిని పోలీస్ అక్కగా నియమించడం జరిగినది. ఈ పోలీస్ అక్క మహిళలకు బాలికలకు సొంత అక్క లాగా వారి సమస్యలను విని సమస్యల పరిష్కారానికి కావలసిన సహకారాలు అందించడం చట్టపరంగా చర్యలు తీసుకోవడం లాంటివి చేస్తారు అన్నారు. మహిళలు మరియు బాలికలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలను ఒక కుటుంబ సభ్యురాలికి చెప్పుకున్నట్లుగా వీరికి వివరించవచ్చు. ఆపదలో ఉన్న వారికి, వేధింపులకు గురవుతున్న వారికి చట్టపరమైన సహకారం అందించి, వారికి అండగా నిలవడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.డిఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాతూ మహిళల రక్షణలో ఇప్పటివరకు షీ టీమ్స్ భరోసా సిబ్బంది పనిచేస్తున్నారని ఇకనుండి పోలీస్ అక్క సేవలు అందిస్తుందని తెలిపినారు.పోలీస్ అక్క కార్యక్రమం కు సంభందించి పోలీసు కళాబృందం వారు పాటా ఆట లతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్ఐ అనిల్ రెడ్డి, షీ టీం ఎస్ఐ నీలిమ, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల, విద్యార్థినుల పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

### జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 15**



: జర్నలిస్టుల సంక్షేమం వృత్తిపరమైన హక్కుల పరిరక్షణే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే హెచ్-143 ప్రధాన లక్ష్యమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా స్పష్టం చేశారు. వేములవాడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు . ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ.. జర్నలిస్టుల వృత్తిగత గౌరవాన్ని కాపాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్లు గుర్తుచేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సాధన కోసం రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటాలే శరణ్యమని పేర్కొన్నారు. సమకాలీన సమాజంలో జర్నలిస్టులకు వృత్తిపరమైన సవాళ్లు పెరుగుతున్నాయని, ఇలాంటి తరుణంలో సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ జర్నలిస్టుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు.

## బలమైన భవిష్యత్తుకు బాల్యమే పునాది: మంత్రి సీతక్క

**ప్రతి అంగన్‌వాడీని అధికారులు సందర్శించాలి.. నాసిరకం సరుకులు సరఫరా చేస్తే**

**బ్లాక్‌లిస్ట్ వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం**

**హైదరాబాద్, జూలై 15 (మీడియా టుడే):**



బలమైన భవిష్యత్తుకు బాల్యమే పునాది అని, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, విద్య, సంరక్షణ అందిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రతి జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి, సూపర్‌వైజర్ తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలను నిరంతరం సందర్శించాలని మంత్రి ఆదేశించారు. కేంద్రాల్లో అందించే భోజన నాణ్యతను పరిశీలించేందుకు అధికారులు స్వయంగా అక్కడే భోజనం చేయాలని సూచించారు. గుడ్లు, పాలు, పప్పు తదితర పోషకాహార సరుకుల నాణ్యత విషయంలో రాజీ ఉండదని, నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు.
భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ప

## ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలల నిర్మాణానికి ప్రారంభోత్సవం

**నడిగూడెం, జూలై 15(మీడియా టుడే):-**



మండలంలోని వల్లాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రధాన ఉపాధ్యాయురాలు తెలపగా సర్పంచ్ కేశగాని సరిత లక్ష్మణ్ త్వరలో మూత్ర శాలల నిర్మాణం చేస్తామని మాట ఇచ్చారు. వారం రోజులు తిరగకుండానే అధికారుల నుండి అనుమతి తీసుకొని మూత్ర శాలల నిర్మాణం చేపట్టడానికి అనుమతులు తెచ్చారు. పాఠశాలలో మూత్రశాల నిర్మాణానికి ఎంపీడీవో మల్సూర్ నాయక్,పంచాయతీ రాజ్ ఏఈ లావణ్య లను ఆహ్వానించి వారి సమక్షంలో సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ మూత్రశాలల నిర్మాణానికి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రణబోతు. మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలూరి సూరమ్మ, ఉపాధ్యాయులు పసుపులేటి ఉపేందర్, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జులై 16 :

సంగారెడ్డి జిల్లా బీజేపీ ఇంచార్జి శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసి బుధవారం నారాయణపేట జిల్లాలో శ్రీనివాస్ ను ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్ పాండే తదితరులు తదితరులు ఉన్నారు.



## విజయవంతంగా కొనసాగుతున్న సర్ ఓటర్ ప్రక్రియ.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 15):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో విజయవంతంగా కొనసాగుతున్న( సర్ ) ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ విజయవంతంగా౦నసాగుతుంది.మండలం లోని మాచారం గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద బిఎల్వోలు నిర్వహిస్తున్నారు గ్రామంలోని ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి సూపర్వైజర్ కోరే రేణయ్య, తాసిల్దార్ కార్యాలయ సహాయకులు బాలాజీ,బి ఎల్ ఓ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలా రేణయ్య, రామనాధం, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బండారుపల్లిలో రాత్రిపూట కూడా కొనసాగుతున్న సార్ ఎన్యుమరేషన్ సర్వే ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యం


**ములుగు బండారుపల్లి జులై15(మీడియా టుడే)**



ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో సార్ (ာ×=)ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియ అత్యంత వేగవంతంగా సాగుతోంది. స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ పర్యవేక్షణలో సిబ్బంది నిరంతరాయంగా ఈ సర్వేను నిర్వహిస్తున్నారు.బుధవారం రాత్రి కూడా సిబ్బంది సమయాన్ని లెక్కచేయకుండా, వీధి దీపాల వెలుతురులో ముమ్మరంగా ఫారాలను భర్తీ చేస్తూ కనిపించారు. ఈ సర్వే ప్రక్రియను కౌన్సిలర్ స్వయంగా దగ్గరుండి పరిశీలిస్తూ, సిబ్బందికి తగిన సూచనలు ఇస్తున్నారు. ఏ ఒక్క అర్హుడి వివరాలు కూడా నమోదు కాకుండా పోకూడదనే ఉద్దేశంతో రాత్రి వేళల్లో కూడా కష్టపడి పని చేస్తున్న సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## బాత్రూమ్‌కు వెళ్లి అదృశ్యమైన మహిళ

**మీడియా టుడే, ఏటూరునాగారం, జూలై 15:**



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన రేగ శిరీష (28) అనుమానాస్పదంగా అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 12వ తేదీ సాయంత్రం బాత్రూమ్‌కు వెళ్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన శిరీష తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆమె ఆచూకీ లభించలేదు.భర్త రేగ విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఏటూరునాగారం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.శిరీష ఆచూకీ తెలిసిన వారు ఏటూరునాగారం సీఐ 8712670113, ఎస్ఐ 8712670090 లేదా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ 8712670091కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దగ్ధం మరియు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేపించిన చిలుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిలుకూరు :-జులై 15( మీడియా టుడే )**



సి ఎం రేవంత్ రెడ్డి గారి మీద అదేవిధంగా మన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి మీద మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం అలాగే అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ ని తీవ్రవాదులు అని సంబోధించడం పై ఈరోజు చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు పోలీస్ స్టేషన్లో అతనిపై కేసు పెట్టడం జరిగింది అదేవిధంగా అతని మాటలను ఖండిస్తూ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీతా వెంకన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు గ్రామ శాఖ అధ్యక్షులు సోందు సర్పంచ్ పుల్లమ్మ నాగయ్య మండల నాయకులు, రాయబారపు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొని దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్

### యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బుధవారం రోజు కాంగ్రెసు పార్టీ నాయకులు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కర్రే వెంకటయ్య నువ్వు జేబులు కొట్టి బతికే బతుకు మా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని విమర్శించే స్థాయి నీది కాదు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఉన్న మా ఎమ్మెల్యే ఐలయ్యని విమర్శిస్తే నిన్ను యాదగిరిగుట్టలో తిరగనీయం.పది సంవత్సరములు అధికారంలో ఉండి ఏం పీకావు.ఆలేరు నియోజకవర్గానికి ఇండ్లు త్రాగు, సాగు నీరు,రోడ్లు రేషన్ కార్డులు ఇచ్చినందుకా! ఎన్డీఆర్ఐ రిపోర్ట్ ఆధారంగా ప్రాజెక్ట్ లోకి నీళు ఆపడం సాధ్యకాదు అని చెప్పారు. అయినా నీ రాజకీయ లబ్ది కోసం యూట్యూబ్ ఛానల్,ఫేస్బుక్, ప్రెస్ మీట్ ల ద్వారా లబ్ది పొందాలని అనుకుంటే మీరు వాటికే పరిమితం ఐతారు. ఇప్పకటికైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని, ఎవరిస్థాయి వారు మర్చిపోకూడదు. మీరు మమ్ములను తిరుగనిచ్చుడు కాదు కొద్దిరోజుల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలే బహిస్కరిస్తారు.

## నిర్బంధాలతో అణచివేయలేరు శ్రీశైలం 98 జీవో నిర్వాసితుల

**నిర్వాసితుల గొంతు నొక్కే ప్రయత్నం: జీవో 98 బాధితుల ఆవేదన**

**చిన్నంబావి జులై 15 మీడియా టుడే న్యూస్**



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమ సమస్యలను నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించిన 98 జీవో శ్రీశైలం నిర్వాసితుల 'ఛలో కొత్తకోట' కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. బుధవారం తెల్లవారుజామునే పలువురు నిర్వాసితుల ఇళ్లకు చేరుకున్న పోలీసులు వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.బెక్కెం గ్రామానికి చెందిన వి. కాంతయ్య, చెల్లపాడు గ్రామానికి చెందిన కె. నరసింహ, పెద్దమారూర్‌కు చెందిన ఎస్. శ్రీనివాసులు, కొప్పునూరు గ్రామానికి చెందిన కాశన్న.డాగోజీరావుతో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాసితుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తెల్లవారుజామునే ఇళ్ల వద్దకు వచ్చి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూడటం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ముఖ్యమంత్రికి తమ గోడును వినిపించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సారవంతమైన భూములు కోల్పోయిన కుటుంబాలు 40 ఏళ్లుగా అమలుకు నోచుకోని జీవో--98 ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు ఇప్పటికీ న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే పలువురు నిర్వాసితులు మృతిచెందారని, మిగిలిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నాయని తెలిపారు.జటప్రోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమి పూజ చేసిన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి, మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వాసితులకు ఉద్యోగాల కల్పనపై ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న నిర్వాసితులను ముందస్తు అరెస్టులతో అడ్డుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించి శ్రీశైలం నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు.

## డ్రైవర్ల జీతాలు ఈఎంఐ కట్టలేకపోతున్నాం

### హైర్ వాహన యజమానుల జిల్లా అధ్యక్షుడు రవి కిషోర్

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 15)



జోగులాంబ గద్వాల జిల్లా లోని అధికారులకు వివిధ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హైర్ వెహికల్స్ బిల్లులను ప్రభుత్వము సకాలంలో చెల్లించకపో వడంతో వాహనాలు ఇఎంఐలు ఇంటి అద్దెలు పిల్లల ఫీజులు సకాలంలో చెల్లించ లేకపోతున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనేపెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ డిమాండ్ చేశారు అద్దె వాహనుల యజమానులు నిరసనకు దిగి నిరసన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 18 నెలలకు పైగా బిల్లులు పెండింగ్లో పెట్టిందని వాటిని వెంటనే 170 కోట్లు నిధులను విడుదల చేయాలని అన్నారు డ్రైవర్ల జీతాలు తమ వాహనాల ఈఎంఐలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఎంఐలు పొలంలో చెల్లించినందున తమ వాహనాల యజమానులకు బ్యాంకు నుంచి నోటీసులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెట్రోల్ డీజిల్ పెరిగిన నేపథ్యంలో తమ కు ప్రతి నెల ఇవ్వాల్సిన అద్దెను 33 వేల రూపాయల నుంచి 55 వేలకు పెంచాలని అద్దె బిల్లులు ప్రతినెలా ఐదో తేదీ నుంచి పదో తే

## చౌకధర దుకాణంలో నాసిరకం సన్నబియ్యం పురుగులు చెత్తతో కూడిన రేషన్ బియ్యం పంపిణీపై లబ్ధిదారుల ఆగ్రహం

**అధికారులు వెంటనే స్పందించి నాణ్యత బియ్యం**

**సరఫరా చేయాలని బాధితుల డిమాండ్.**

**మర్కూక్ జులై 15(మీడియా టు డే**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంపై మర్కూక్ మండల కేంద్రంలోని చౌకధర దుకాణాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత లేకపోవడంతో రేషన్ కార్డుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మర్కూక్ గ్రామంలో రేషన్ దుకాణాల్లో పురుగులు పట్టిన ధూళి చెత్త కలిసిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన పాత నిల్వలనే తిరిగి పంపిణీ చేస్తున్నారని తూనికల్లోనూ తేడాలు ఉన్నాయని వాపోతున్నారు.ఇంటికి తెచ్చి వండుకునే పరిస్థితే లేదు. పిల్లలకు కూడా పెట్టలేని పరిస్థితి. సన్నబియ్యం అంటూ ఇలాంటి నాసిరకం బియ్యం ఇస్తే ప్రయోజనం ఏముంది అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ధిదారులు మాట్లాడుతూ పేదలకు మంచి బియ్యం ఇవ్వకుండా మోసం చేస్తున్నారుఅని ఆరోపించారు.ఈ విషయంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి నాణ్యత తనిఖీలు నిర్వహించాలని,నూతన నిల్వలతో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మదిర నియోజకవర్గం లోని ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి సిసి రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. తొలిత మండలానికి విచ్చేసిన ఆయనకు మండల నాయకత్వం ఘన స్వాగతం పలికింది.అనంతరం పలు గ్రామాలైన రామన్నపాలెం, ఇనగాలి,తక్కెళ్ళపాడు, బనిగిండ్లపాడు,మీనవోలు, రేమిడిచర్ల గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు, పిదప మండల కేంద్రమైన ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన ఆల్టింగ్కు అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ ప్రజా నాయకులు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని గ్రామాల్లో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు లేకుండా చర్యలు చేపడతానని ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు తన పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధానమిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి,ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి,యరమల పూర్ణచంద్రారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ నీనో ప్రభావంపై రైతులకు అవగాహన

**తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే పంటలను ఎంచుకోవాలి**

**వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య**




**మీడియా టుడే మధిర:**
రైతులు ఎల్ నీనో పరిస్థితుల దృష్ట్యా వానాకాల సీజన్లు స్వల్పకాలిక తక్కువ నీటితో అధిక దిగుబడులను ఇచ్చే పంట రకాలను ఎంచుకోవాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య బుధవారం రైతులకు పలు సూచనలు చేశారు. మండలాలలో జూలైలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతున్న నేపథ్యంలో భూగర్భ జలాల మట్టం తగ్గుతుందని దాని దృశ్య ప్రత్యామ్నాయ పంటలైన పెసలు,మినుములు, కందులు,జొన్నలు మరియు ఇతర చిరుధాన్యాల పంటలు పండించుకోవాలని తెలిపారు. రైతులు ముందస్తు ప్రణాళికలో భాగంగా మిర్చికి బదులుగా తక్కువ నీటితో సాగే పంటలను వేయటం శ్రేయస్కరమన్నారు. భూగర్భ జలాలు పెంచేలా రైతులు ఫార్మా పాంట్స్ (పంట కుంటలు)ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం వి బి జి రామ్ పథకం ద్వారా 100% రాయితీపై అందిస్తుందని ఈ పథకానికి రైతులందరూ అధిక మొత్తంలో వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తిచేసి పూర్తిస్థాయిలో అప్పగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మీడియా టుడే జూలై 15 :**
ఈ నెలాఖరు నాటికి వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి పూర్తిస్థాయిలో అప్పగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల, టిజిఎంఐడిసి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన పనులపై ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ ప్రగతిని సమీక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.అలాగే విద్యుత్, నీటి సరఫరా, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను సమయానికి అందుబాటులోకితీసుకురావాలని ఆదేశించారు. విభాగాల మధ్య సమన్వయం పెంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హాస్టల్ నిర్మాణ పనులను కూడా సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ రమేష్,వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర రావు,కెపిసి ప్రత్యేక ఇంజినీర్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 10 గంటల తర్వాత దుకాణాలు తెరిస్తే కేసులు నమోదు: భైంసా టౌన్ సీఐ హెచ్చరిక.

**భైంస, జూలై 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
భైంస పట్టణంలో రాత్రి 10 గంటల తర్వాత దుకాణాలను నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భైంసా టౌన్ సీఐ సాయి కుమార్ హెచ్చరించారు. ఇప్పటికే జూలై 14వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత కూడా దుకాణాలు నిర్వహించిన ఇద్దరు షాపు యజమానులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.రాత్రి వేళల్లో దుకాణాలు తెరిచి ఉంచడం వల్ల అనవసరంగా ప్రజల రాకపోకలు కొనసాగడంతో పాటు మద్యం సేవించిన వ్యక్తులు గుమికూడి గొడవలు, దాడులు, ఇతర శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందున ఈ చర్యలు చేపట్టినట్లు వివరించారు.భైంసా పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల యజమానులు రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ తమ దుకాణాలను నిర్వహించరాదని సూచించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రజలు కూడా రాత్రి వేళల్లో అనవసరంగా బయట సంచరించకుండా పోలీసులకు సహకరించి, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని సీఐ చూపించారు.

# నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలి**

**బాలింతలకు నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన కల్పించాలి**

**నార్మల్ డెలివరీలు అయ్యేలా ప్రోత్సహించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సంకల్ప్ పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 15 :**
నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సంకల్ప్ లో భాగంగా నవజాత శిశువుల మరణాల నివారణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల గైనకాలజిస్టులు, చిన్న పిల్లల వైద్య నిపుణులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత మూడు నెలల్లో నవజాత శిశువుల మరణాలు, కారణాలపై సుదీర్ఘ సమీక్ష చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ఎస్ఎన్ సీ యూలో సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నవ జాత శిశువుల మరణాల శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని తెలిపారు. జిల్లాలో మరణాలు సున్న శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆదేశించారు బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు.అందరి వైద్య పరీక్షల వివరాలు భద్రపర్చాలని స్పష్టం చేశారు. గర్భిణులతో అవసరమైన వ్యాయామం. యోగా ఆసనాలు వేయించాలని, నార్మల్ డెలివరీ తో లాభాలు తెలియజేస్తూ ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ఎక్కువ సంఖ్యలో అయ్యేలా చూడాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణులకు మాత్రమే సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని స్పష్టం చేశారు. బాలింతలు అప్పుడే పుట్టిన పిల్లలకు పాలు ఇవ్వడం, ఇతర జాగ్రత్తలపై వైద్యులు, సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పుట్టిన బిడ్డను మొదటి గంటలోగా తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు. నెలలు నిండని, తక్కువ బరువుతో పుట్టిన నవ జాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఖసమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రేడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, డీ సీ హెచ్ ఎస్ రవీందర్, మెడికల్ ఆఫీసర్లు, గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొడలో నొప్పి, వాపును నిర్లక్ష్యం చేయొద్దు

**అరుదైన రక్తనాళాల వ్యాధికి యశోదాలో విజయవంతమైన శస్త్రచికిత్స**

**- మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల యువతికి పూర్తిస్థాయి ఉపశమనం**




**మహబూబ్‌నగర్, జూలై 15( మీడియా టుడే ప్రతినిధి):**
కాళ్లలో లేదా తొడలో నిరంతర నొప్పి, వాపు కనిపిస్తే దానిని కేవలం కండరాల సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇవి ఆర్టిరియోవీనస్ మాల్ఫార్మేషన్ అనే అరుదైన రక్తనాళాల వ్యాధికి సంకేతాలు కావచ్చని తెలిపారు. సకాలంలో గుర్తించి అత్యాధునిక వైద్యం అందిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని వైద్యులు పేర్కొన్నారు.మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల శ్రీలత ఎడమ తొడలో తీవ్రమైన నొప్పి, వాపుతో మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో ఆమెకు ఎడమ తొడలో ఆర్టిరియోవీనస్ మాల్ఫార్మేషన్ ఉన్నట్లు నిర్ధారించారు. పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో వాస్కులర్, ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు సంయుక్తంగా అత్యాధునిక శస్త్రచికిత్స నిర్వహించి వ్యాధిగ్రస్త రక్తనాళాల గుంపును విజయవంతంగా తొలగించారు.కన్సల్టెంట్ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్ డా. రంజిత్ కుమార్ ఆనందసు, కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ డా. ఎం.వి. చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన ఈ శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.వైద్యుల వివరాల ప్రకారం శస్త్రచికిత్స అనంతరం రోగికి నొప్పి గణనీయంగా తగ్గడంతో పాటు వాపు పూర్తిగా తగ్గిపోయింది. అసాధారణ రక్తనాళాల సమస్య పూర్తిగా తొలగిపోగా, కాలి పనితీరు సురక్షితంగా నిలిచింది. ఎలాంటి ప్రధాన శస్త్రచికిత్స అనంతర సమస్యలు తలెత్తలేదని, ప్రస్తుతం రోగి ఫాలోఅప్‌లో ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డా. రంజిత్ కుమార్ ఆనందసు మాట్లాడుతూ, “ఆర్టిరియోవీనస్ మాల్ఫార్మేషన్ అరుదైన రక్తనాళాల వ్యాధి. చాలామంది దీన్ని సాధారణ కండరాల నొప్పి లేదా వాపుగా భావిస్తారు. కానీ సకాలంలో గుర్తిస్తే అత్యాధునిక వాస్కులర్ శస్త్రచికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చు. బహుళ విభాగాల వైద్యుల సమన్వయం ఇలాంటి కేసుల్లో కీలకం” అని తెలిపారు. డా. ఎం.వి. చంద్రమౌళి మాట్లాడుతూ, “వ్యాధిగ్రస్త రక్తనాళాలను తొలగించిన తర్వాత ఆరోగ్యకరమైన కణజాలాన్ని సంరక్షించడం ద్వారా అవయవాల పనితీరు, రూపాన్ని కాపాడవచ్చు” అని వివరించారు. యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ యాజమాన్యం స్పందిస్తూ, కాళ్లలో నిరంతర నొప్పి, వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించింది. అత్యాధునిక వాస్కులర్ ఇమేజింగ్, ఆధునిక శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జన్ల సమన్వయంతో అరుదైన రక్తనాళాల వ్యాధులకు కూడా విజయవంతంగా చికిత్స అందిస్తున్నామని పేర్కొంది. ఈ కేసు ద్వారా సాధారణ కండరాల సమస్యలా కనిపించే లక్షణాల వెనుక కూడా తీవ్రమైన రక్తనాళాల వ్యాధులు దాగి ఉండే అవకాశం ఉందని, సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్సతో శాశ్వత అవయవ నష్టం, వైకల్యాన్ని నివారించవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేశారు

# పీపీఆర్ టీకాలతో పశుసంపదకు రక్షణ

**పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక**

**ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుకోవాలని - సర్పంచ్ రాణి మల్లేశం**

**మర్కూక్ జులై 15(మీడియా టు డే )**
గొర్రెలు మేకలను ప్రాణాంతక పీపీఆర్ (పెస్ట్ డెస్ పెటిట్స్ రూమినెంట్స్) వైరస్ వ్యాధి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మర్కుక్ సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని మర్కూక్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పీపీఆర్ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ రాణి మల్లేశం, పశువైద్యాధికారి డాక్టర్ శిరీషతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి మల్లేశం మాట్లాడుతూ పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాల ద్వారా గొర్రెలు, మేకలను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుకోవాలని సూచించారు.పశు వైద్యాధికారి డాక్టర్ శిరీష మాట్లాడుతూ, పీపీఆర్ వ్యాధి గొర్రెలు, మేకల్లో అత్యంత వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని, వ్యాధి సోకితే భారీ నష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి గొర్రె, మేకకు తప్పనిసరిగా టీకా వేయించడం ద్వారా వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చని, పశుసంపదను సంరక్షించుకోవడంతో పాటు రైతుల ఆర్థిక నష్టాలను తగ్గించవచ్చని వివరించారు. ఇంకా టీకాలు వేయించని పశుపోషకులు సమీప పశువైద్య సిబ్బందిని సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ సిబ్బంది, గొర్రెలు--మేకల పెంపకందారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గౌడల ఐక్యతకు ఉప్పల్ వేదిక

**నూతన గౌడ సంఘం ఏర్పాటుకు శ్రీకారం - నేర్దం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో తేనేటి విందు సమావేశం**

**- సమాజ హక్కుల సాధనే సంఘం ప్రధాన లక్ష్యమని వెల్లడి - సభ్యత్వ నమోదు, భవిష్యత్ కార్యాచరణపై కీలక తీర్మానాలు**

**ఉప్పల్, జూలై 15 (మీడియా టుడే ప్రతినిధి):**
గౌడ సమాజ ఐక్యత, హక్కుల సాధన లక్ష్యంగా ఉప్పల్ చిలకనగర్‌లోని నోవా బ్యాంకెట్ హాల్‌లో బుధవారం నిర్వహించిన తేనేటి విందు సమావేశంలో నూతన గౌడ సంఘం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.నేర్దం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంఘం పేరుతో పాటు ప్రాథమిక సభ్యత్వ నమోదు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.ఈ సందర్భంగా నేర్దం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సంఘం సమర్థవంతమైన వేదికగా పనిచేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలు, ఉపాధి, విద్య, సామాజిక భద్రత వంటి అంశాల్లో గౌడలకు న్యాయమైన అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని చెప్పారు.సమాజంలోని కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేలా ప్రత్యేక సహాయ నిధి ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రతిపాదించారు. ప్రతి సభ్యుడు సమాజ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి ఉప్పల్, చిలకనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గౌడ సోదరులు, యువత, పెద్దలు హాజరై నూతన సంఘానికి మద్దతు ప్రకటించారు. గౌడ సమాజ ఐక్యతకు ఈ సమావేశం నాంది పలికిందని పలువురు అభిప్రాయపడ్డారు.



# రీ సర్వే తో అన్ని రకాల భూముల సమస్య లు పరిష్కారం అవుతాయి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 15**

:రీ సర్వేతో అన్ని రకాల భూముల సమస్యలు పరిష్కారమవుతాయని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం గణపురం మండలం, చెల్పూర్ రైతు వేదిక, ధర్మరావుపేటలో నిర్వహించిన భూముల రీ సర్వే గ్రామ సభలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో ఆక్రమించిన అంశాలను బయటికి తీసి హద్దులు వేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో రైతులందరూ పాల్గొనాలని సూచించారు. ఎన్నోఏండ్లుగాదున్నుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపట్టిన కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్రప్రభుత్వం స్పష్టమైనటువంటి ఆదేశాలతో సర్వే నిర్వహించి మోకా మీద దున్నుకున్నటువంటి రైతులందరికీ పాసుబుక్కులు ఇచ్చి రైతు బీమా, రైతుబరోసా పంట రుణాలు ఇచ్చే విధంగా చేసేందుకు ఈ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్వే షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా గ్రామాలలో టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. భూమి కన్నతల్లి లాంటిదని భూ హక్కులు లేక ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా, రైతు బీమా, బ్యాంకు రుణాలు విక్రయాలు నిర్వహణకు వెసులుబాటు ఉంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే ప్రక్రియకు జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చామని వారందరూ సర్వేలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణపై లైసెన్స్ డ్ సర్వేయర్లుకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నో ఏళ్ల నాటి భూ సమస్యలు కూడా సర్వే ద్వారా పరిష్కారం అవుతాయని అందరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే అధికారులు దృష్టికి తీసుకువచ్చినట్లయితే సర్వే చేస్తారని తెలిపారు. సర్వే నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామంలో ఉన్న అన్ని భూములు రీ సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించి గ్రామ సభలు నిర్వహిస్తున్నదని, సర్వే జరిగితే తప్ప భూ సమస్యలు పరిష్కారం కావని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో 5 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లాలో 70 గ్రామాలు ఎంపిక చేసినట్లు తెలిపారు.రీ సర్వేలో ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం, పట్టా భూములకు హద్దులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతి రాజ్,ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అటవీశాఖ అధికారులను భాగస్వామ్యం చేస్తూ భూములకు హద్దులు నిర్ణయిస్తాని తెలిపారు.ఈ గ్రామసభలలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి,ఆర్డిఓ హరికృష్ణ,తహసీల్దార్ రాజేశ్వరరావు,ఎంపిడిఓ భాస్కర్, సర్పంచులు,కావటి రజిత,హైమావతితదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

**ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- జీనుకాల కృష్ణాకర్ రావు**

**మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం.. యూరియా యాప్ విధానంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించిన బీజేపీ నాయకులు**



**జెడి మల్లంపల్లి జూలై 15 (మీడియా టుడే)**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం సోమవారం మండల అధ్యక్షుడు బైకానీ మహేందర్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లంపల్లి మండల ఇన్‌చార్జి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జీనుకాల కృష్ణాకర్ రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం మూడో దశకు చేరుకుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి బీఎల్ఏ--2 (దీూా2) బాధ్యతాయుతంగా పనిచేసి, అవసరమైన దరఖాస్తు ఫారాలను నింపించి సంబంధిత లిబీఎల్ఓ (దీూా)లిలకు అందజేయాలని సూచించారు.సమావేశంలో పార్టీ మండల మోర్చాలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు. ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా మాలోతు బాలాజీ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా మార్శెట్టి రాజేందర్ నియమితులైనట్లు వెల్లడించారు.అనంతరం రైతుల సమస్యలపై స్పందించిన జీనుకాల కృష్ణాకర్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం యూరియాను నేరుగా రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం యాప్ విధానాన్ని అమలు చేయడం వల్ల రైతులు అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండిగా వెంకన్న, గాదం కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, రేగూరి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి, బండి బాబు, కొండ యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిగా రాజు, మండల కార్యదర్శులు పోతరాజు సంపత్, గొట్టెముక్కల నరేష్ శర్మ, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, మాలోత్ యాకుబ్, బయ్యా రాజేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైకోర్ట్ ఉత్తర్వులను గౌరవించని
# కరీంనగర్ జిల్లా జమ్మికుంట సీఐ

**సినియర్ సిటిజన్లకు బ్రతికే అర్హత లేదా? - మాదిరెడ్డి రవిందర్ రెడ్డి(హార్ట్ పెషేంట్ శంభునిపల్లి గ్రామం, జమ్మికుంట**

**మేము బ్రతికి ఉండగానే మా పేరిట ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయమని కుతుర్లు అల్లుళ్లు కొడుతున్నారు - సహకరిస్తున్న స్థానిక జమ్మికుంట సి.ఐ**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 15**

వ్యవసాయ భూములను తమపేరిట పట్టాచేయలని కూతుర్లు అల్లుళ్ళు, గత 9 నెలల నుండి ఇంట్లో అక్రమంగా ఉంటు కొడుతూ చంపాలని చూస్తున్నారు అని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామం కు చెందిన మాదిరెడ్డి రవిందర్ రెడ్డి తండ్రి: తిరుపతిరెడ్డి వయస్సు 70 సంవత్సరాలు మరియు మాదిరెడ్డి సుబాషిణి భర్త: రవిందర్ రెడ్డి వయస్సు 67 సంవత్సరాలు.మాకు ముగ్గురు కూతుళ్ళు 1) పెద్దిరెడ్డి రమాదేవి 2) గుడిపాట మౌనిక 3) చిట్టెటి స్వాతి అందరికి వివాహాలు జరిగిన్నాయి. మొదటి కూతురు హైదరాబాద్ లో , రెండవ కూతురు హన్మకొండలో నివాసముంటున్నారు. మాకు ఉండటానికి ఇల్లు లేనందున మా చిన్న కూతురు శంభునిపల్లి గ్రామం లో కట్టుకున్న సొంత ఇంట్లో నివాసం ఉంటున్నాము.మా వృత్తి వ్యవసాయం.మాకు ఆరోగ్యం బాగాలేనందున మా వ్యవసాయ భూములు వేరేవాళ్లకి కౌలుకు ఇచ్చి వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నాము. మా అన్న అయిన మాదిరెడ్డి రాజిరెడ్డి 70 సంవత్సరాల క్రితం సొంత అమ్మమ్మ అయిన వంగల మాణిక్యమ్మ గారికి దత్తత వెళ్లాడు.మా తండ్రి గారు అయిన తిరుపతి రెడ్డి 2020 సంవత్సరంలో చనిపోగానే ఆస్తి కోసం మాకు వున్నటువంటి భూములపై మా అన్న కేసులు వేయగా అట్టి కేసు పెండింగ్లో లో ఉంది.కేసు పెండింగ్ లో ఉండగా పై చెప్పిన మా కూతుళ్లు పెద్దిరెడ్డి రమాదేవి,గుడిపాటి మౌనిక మరియు వారి భర్తలు మా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి మమ్మల్ని కొడుతు తిడుతూ భయభ్రాంతులకు గురిచేసి ఇంట్లో నుండి గెంటివేశారు .మాకు తినడానికి తిండిలేక, ఉండటానికి గూడులేక కట్టుకోవడానికి బట్టలు లేకుండా, వైద్యానికి డబ్బులు లేక రోడ్ల మిద జీవనం వెళ్లతీస్తున్నాము.మా ఇంట్లోకి మేము వెళ్దాం అని ప్రయత్నించగా మాపై దాడి చేశారు.ప్రతి సంవత్సరం మాకు కౌలు ద్వారా వచ్చే ఆదాయము రాకుండా అడ్డుపడి స్థానిక సి.ఐ రామక్రిష్ణ కౌలుకు చేసే వ్యక్తికి ఫోన్ చేసి బెదిరించగా అతను కౌలుకు చేయలేదు. మేము సొంతంగా అయిన చేసుకుందాం అని భూమి మిదకు వెళ్లగా నా రెండవ కూతురు అయిన మౌనిక పైపు లైను, మోటరు, స్టాటరు, వైర్లు అన్ని పగలకొట్టి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి విషయం అయి ఆమెను అడగగా నా పై నా భార్యపై దాడికి దిగారు. ఇట్టి విషయమై స్థానిక పోలిసుస్టేషన్లో అధికారులకు దరఖాస్తు ఇవ్వగా ఎలాంటి చర్యలు తీసుకొలేదు.గత ఎనమిది నెలలుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లినా దరఖాస్తు ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం లేదు.మేము ఇట్టి విషయమై రెవెన్యూ అధికారులకు వయెవృద్దుల చట్టం కింద ఆశ్రయించగా వారు మా కూతుళ్లని నెల నెల పోషణ నిమ్మిత్తం డబ్బులు ఇవ్వమని మరియు ఇంట్లోనే ఉండమని భూములు రిజిస్ట్రేషన్ చేయమని బెదిరించకూడదని ఉత్తర్వులు ఇచ్చారు. ఆ తర్వాత కూడా స్థానిక పోలిసులను ఆశ్రయించగా ఎలాంటి ఫలితం లేదు.అట్టి అర్డరు తీసుకొని మా ఇంటి వెళ్లగా మరల ఇద్దరు కుతుర్లు అల్లుళు కలిసి దాడికి ప్రయత్నం చేసారు. చివరంగా గౌరవ హై కోర్టును ఆశ్రయించంగా డబ్ల్యు పి నెం. 20003/ 2026 మాకు భద్రత కల్పించమని స్థానిక సి.ఐ కి గౌరవ హైకోర్టు ఆదేశించడం జరిగింది. ఆ తరువాత మేము తేది 1/07/2026 నాడు స్థానిక సి.ఐ ని సంప్రదించగా మాకు భద్రత కల్పించకుండ ఎలాంటి విచారణ లేకుండా మా దరఖాస్తు మూసి వేయడం జరిగింది.ఇట్టి విషయాన్ని సిరియస్ గా తీసుకున్న న్యాయ స్థానం 09.07.2026 నాడు తిరిగి మాకు మా కూతుర్లు అల్లుళ్ల నుండి భద్రత కల్పించమని సీఐ కి ఆదేశించడం అయినది.ఈరోజు అనగా 15/07/2026 హై కోర్ట్ ఉత్తర్వులను తీసుకెల్లి సీఐ కూ చూపించాగా అతను ఆ ఆర్డర్ కాపీ ని చూసి మా మొఖం పైన విసిరేసి బయటకు వెళ్ళండి అని గద్దరించాడు. మేము ఇచ్చిన ఆర్డర్ కాపీ ని చూసిన తరువాత రసీదు ఇవ్వమని అడుగగా ఇది పోస్ట్ ఆఫీస్ కాదు పోలీస్ స్టేషన్ అని గద్దరించాడు.గతంలో స్థానిక సి.ఐ సినియర్ సిటిజన్ లు అయిన మమ్మల్ని పోలిసు స్టేషన్ కు పిలిచి మా భూములను మా కుతుర్లకు రిజిస్ట్రేషన్ చేయమని లేకపోతే మీ మిద తప్పుడు కేసులు పెడతామని బెదిరించినాడు.ఇట్టి భూముల పై కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా మా ఇద్దరు కుతుర్లని ప్రోత్సహించి మా తల్లిగారు అయిన మాదిరెడ్డి ఈశ్వరమ్మ భర్త: లేట్ తిరుపతి రెడ్డి వయస్సు: 85 సంవత్సరాలు తో తప్పుడు కేసు పెట్టించినాడు. మాకు అనుమతిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి ని, హొంమంత్రి ని , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలిసు ను కలిసి వస్తావాలతో మా గోడు విన్నవించుకుం... విన్నవించుకుంటామని మా మనవి. మా పై గతంలో హత్యా ప్రయత్నం చేయగా మా కుతుర్లు అల్లుళ్ల పై స్థానిక పోలిసు స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ 180/2026 కేసు నమోదు చేసారు. పోలీసు వారు ముందుగానే స్పందించి ఉంటే మాకు ఈ పరిస్థితి వచ్చిఉండేది కాదు. మేము బ్రతికి ఉండగానే మా పేరిట ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయమని కొడుతున్న మరియు చంపే ప్రయత్నం చేస్తున్న మా కుతుర్లు అల్లుళ్లకు సహకరిస్తున్న స్థానిక జమ్మికుంట సి.ఐ పై చట్టరిత్యా చర్యతీసుకోగలరు అలాగే మాకు మా కూతుర్లు మరియు అల్లుళ్ళ తో మరియు స్థానిక సీఐ తో ప్రాణభయం ఉంది. కేవలం మొదట్లో సీఐ చెప్పినట్లుగా మా కూతుర్ల పేరు మీద భూములను రిజిస్ట్రేషన్ చేయనందుకు మా ఈ దుస్థితి వచ్చింది. కావున మాకు న్యాయం చేయగలరని మనవి.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని
# పారదర్శకంగా, గడువు లోగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-అర్హులైన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే లక్ష్యం**

**-వంద శాతం డిజిటలైజేషన్ కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలి**

**-మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు నోటీసులు అందిన వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించాలి.**

**-అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేస్తే వెంటనే జారీ చేస్తాం.**

**-రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --సర్ ) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలు జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటిని పరిష్కరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43,781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 8,48,491 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 68.22 శాతం పురోగతికి సమానమని, ఇంకా 3,95,290 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఇప్పటికే డిజిటలైజ్ చేసిన వివరాల్లో సుమారు 72 వేల ఓట్లకు సంబంధించిన అనామలీలుగా గుర్తించామని, వాటిని రానున్న రెండు నెలల్లో విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.సుమారు 25 వేల మంది ఓటర్లు కేవలం ఎన్యూమరేషన్ ఫారాలను మాత్రమే సమర్పించి, అవసరమైన వివరాలు నమోదు చేయకపోవడంతో మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. అటువంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నోటీసులు అందిన వెంటనే అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే పరిశీలించి, అర్హులైన వారి పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుతామని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పత్రాల కోసం ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖల ద్వారా వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం అధికారులు 85 శాతం వరకు డిజిటలైజేషన్ పూర్తి చేయగలరని, అయితే 100 శాతం పూర్తి కావాలంటే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్వోలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజల నుంచి తిరిగి సేకరించేందుకు సహకరించాలని, ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వీలైనంత ఎక్కువ మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా అందరూ కృషి చేయాలని, తక్కువ సంఖ్యలో మాత్రమే మ్యాపింగ్ కాని ఓటర్లు మిగిలితే వారికి అవసరమైన పత్రాలు సేకరించి తుది జాబితాలో చేర్చడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఎవరికైనా ఫారం అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్వోను సంప్రదించి ఫారం తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, మంకెన రమేష్, కె. వెంకట్ రావు, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ ప్రతినిధి సిహెచ్. వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరారెడ్డిపల్లిలో తాటి,ఈత చెట్లను అక్రమంగా నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎరుకల వెంకటేష్ గౌడ్

**మీడియా టుడే, జూలై15/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గల సర్వే నంబర్ 280,281 లోని తాటి చెట్లను అక్రమంగా నరికి వేసిన వ్యక్తులపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు,మరియు తుర్కపల్లి మండల కల్లుగీత కార్మిక సంఘం



మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాటి చెట్లపై ఆధార పడి జీవనం సాగిస్తున్న కళ్ళు గీత కార్మికుల పొట్టను గొట్టిన ఎంతటి వారినైనా వదిలి పెట్టే సమస్యే లేదని హెచ్చరించారు కళ్ళే జీవనాధారంగా వృత్తిని కొనసాగిస్తున్న గౌడ సోదరుల కుటుంబాలను రోడ్డున పడేసిన కళ్ళు పారె నాలుగు తాటి చెట్లను అన్యాయంగా అక్రమంగా జేసిబీ సహాయంతో నరికి వేసిన బూ యజమాని పైన జేసిబి యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళ్ళు గీత కార్మికులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు లేని పక్షంలో కళ్ళు గీత కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# పోలీసుశాఖ సమిష్టి కృషితో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం

## సునిత రెడ్డి ఐపీఎస్.,



**వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి సి రమేష్ రెడ్డి 15**

ఎస్పీ వ్యూహాత్మక నాయకత్వంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జోన్ -7 డిఐజీ, కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవ పర్యటనను వనపర్తి జిల్లా పోలీసులు అత్యంత సమర్థవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు జోగులాంబ జోన్ -7 డిఐజీ శ్రీ ఎల్ ఎస్, చౌహన్, ఐపీఎస్,. ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.,లి విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు శాఖ ముందస్తుగా సమగ్ర కార్యాచరణ రూపొందించి, 850 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బహుళస్థాయి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసింది. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, రూట్ లైనింగ్, ట్రాఫిక్ నియంత్రణ, కీలక కూడళు ,, ప్రజా రాకపోకల ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., గారు స్వయంగా ప్రతి ఏర్పాటును నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఆమె వ్యూహాత్మక ప్రణాళిక, సమన్వయ నైపుణ్యం, ముందుచూపు, నిరంతర పర్యవేక్షణతో పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.బందోబస్తు విధుల్లో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, వాహన తనిఖీ బృందాలు, రిజర్వ్ పోలీసు బలగాలు సమన్వయంతో పనిచేసి అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జోగులాంబ జోన్ -7 డిఐజీ ఎల్ ఎస్, చౌహన్, ఐపీఎస్, జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి ఐపీఎస్., ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతం కావడంలో ప్రతి పోలీసు అధికారి, ప్రతి పోలీసు సిబ్బంది చూపిన కర్తవ్యనిబద్ధత, అప్రమత్తత, సమయపాలన, క్రమశిక్షణ ప్రశంసనీయమైనవి. జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు, పోలీసు శాఖ మధ్య నెలకొన్న అద్భుతమైన సమన్వయం వల్లే ఈ భారీ బందోబస్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తయింది.బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. వారి సేవాస్ఫూర్తి, వృత్తి నైపుణ్యం, అంకితభావానికిహృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే క్రమశిక్షణ, సమన్వయం, ప్రజాసేవా దృక్పథంతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని తెలిపినారు

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించిన: సురేష్ నాయక్

**ఉమ్మడి వరంగల్ జిల్లామీడియా టుడే జూలై 15**

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, బుధవారం రోజు రాయపర్తి, పెద్దవంగర మండలాల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ ఏజెంట్ల ఇన్‌చార్జి ధరావత్ సురేష్ నాయక్ విస్తృతంగా పర్యటించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులతో కలిసి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయపర్తి మండలంలోని కొలనుపల్లి, తిరుమలాయపాలెం, పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో సమావేశమై ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ఓటరు జాబితా పరిరక్షణ, ఓటు హక్కు రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే తరహా అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఓ లు బిఎల్ఏ లు కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య నిర్మూలనకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలి

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి - అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: జూలై 15**

మాదక ద్రవ్యాల వ్యసనం సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని శారీరక, మానసిక సమస్యలకు గురిచేస్తుందని డ్రగ్స్ నివారించడానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్య నిర్మూలన సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈసందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని అందులో భాగంగా సంక్షేమ శాఖల అధికారులు ప్రతి నెల బాలుర హాస్టల్స్ లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై వైద్య శాఖ వారు తగినవిధంగా అవగాహన కల్పించాలని అవసరమైన మేరకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. డ్రగ్స్ వాడకం తో కలిగే మానసిక, శారీరక సమస్యల పై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. పోలీసు శాఖ వారు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, సున్నితమైన ప్రదేశాలలో సమర్థవంతమైన నిఘాతో డ్రగ్స్ నిర్మూలనకు చ్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, కాలేజీల పై ప్రత్యేక నిఘాతో పర్యవేక్షించాలన్నారు. సంబంధిత శాఖల వారు ప్రణాళిక కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నిర్వహించిన కార్యక్రమాల వివరాలను తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా ను ముందుంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, డ్రగ్ ఇన్స్పెక్టర్ మౌనిక, అడిషనల్ డిసిపిలు కుత్బుల్లాపూర్ పురుషోత్తం, కూకట్ పల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు పూడిక మట్టిని నివాస ప్రాంతాల్లో డంపింగ్ చేయొద్దు

- దుర్వాసనతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు
- దుర్గానగర్, బాబానగర్, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లో డంపింగ్ నిలిపివేయాలని కాలనీవాసుల డిమాండ్
- ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలని అధికారులకు వినతి

**ఉప్పల్, జూలై 15 (మీడియా టుడే ప్రతినిధి):**

హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు పూడికతీతలో వెలికితీసిన బురద, వ్యర్థ మట్టిని నాచారం డివిజన్ పరిధిలోని దుర్గానగర్, బాబానగర్, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లో డంపింగ్ చేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పూడిక మట్టి నుంచి వెదజల్లుతున్న దుర్వాసన కారణంగా కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.ఈ ప్రాంతానికి సమీపంలోని పాఠశాలల్లో చదువుతున్న సుమారు రెండు వేల మంది విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉన్నందున ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నివాస ప్రాంతాల్లో పూడిక మట్టిని డంపింగ్ చేయకుండా వెంటనే అనువైన ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలని సంబంధిత అధికారులను కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించి కాలనీవాసులకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కలగ సర్వేష్, పొన్నాల రాజు, సంతోష్ కుమార్, హాజీ, నూతనకంటి రాజు, కమరుద్దీన్, బదరయ్య, సుధాకర్, రఘు, లక్ష్మణ్ కుమార్, వెంకన్న, ఫఖ్రుద్దీన్, కమీల్, సంతోష్ రెడ్డి, ఫసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# పీఎం రాహత్ పీఎం రాహ్ వీర్ పథకాలపై ప్రజలకు అవగాహన

## -మీరు ఒక రాహ్ వీర్ అవ్వండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 15 :**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడడంతో పాటు ప్రమాద బాధితులకు సహాయం చేసి పౌరులకు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఎం.ఓ.ఆర్.టి.హెచ్ ఆధ్వర్యంలో పీఎం రాహత్ మరియు పిఎం రాహ్ వీర్ పథకాలను అమలు చేస్తుంది. ఈ రెండు పథకాల ప్రధాన ఉద్దేశం గోల్డెన్ అవర్ లో రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించి ప్రాణాలను రక్షించడం మరియు ప్రజల్లో మానవత్వాన్ని బాధ్యతాయుతమైన స్పందనను పెంపొందించడం పిఎం రాహత్ పథకం రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను లక్షల వరకు ఉచిత క్యాష్ లెస్ వైద్యం లేదా ప్రమాదం జరిగిన తేదీ నుండి గరిష్ట ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స అందించబడుతుంది. పీఎం రాహత్ ముఖ్యాంశాలు 1.5 లక్షల వరకు ఉచిత క్యాష్ లెస్ వైద్యం, లేదా ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స, ప్రభుత్వం గుర్తించిన ఎంపానెల్ట్ ఆసుపత్రుల్లో చికిత్స, నిజామాబాద్ జిల్లాలో పైలట్ ఆసుపత్రులు మనోరమ హాస్పిటల్, ప్రగతి హాస్పిటల్, పీఎం రాహ్ వీర్ పథకం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందిన బాధితులకు గోల్డెన్ అవర్ లో సహాయం చేసి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చేసిన వ్యక్తిని రాహ్ వీర్ గా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రూపాయలు 25వేల నగదు ప్రోత్సాహం అందజేస్తుంది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఈ.దర్ ఎలక్ట్రానిక్ డీటెయిల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ ద్వారా నమోదు చేసి పోలీసు శాఖ, రవాణా శాఖ, ఆరోగ్యశాఖ, ఆసుపత్రులు, బీమా సంస్థలు మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన చర్యలను వేగవంతంగా చేపడుతాయి రోడ్డు ప్రమాద బాధితులకు చూసిన వెంటనే భయపడకుండా సహాయం చేయండి. సమయానికి అందించిన సహాయం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. గోల్డెన్ పవర్ లో అందించే సహాయం ఒక ప్రాణాన్ని కాపాడుతుంది రోడ్డు ప్రమాద బాధితుడికి వెంటనే సాయం చేయండి 112/100/108 కు సమాచారం అందించండి. మీరు కూడా ఒక రాహ్ వీర్ అవ్వండి అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.

# రోడ్డు భద్రతా చర్యలుపై అవగాహన

## కలిపించిన ఆలేరు పోలీసు ఇన్స్పెక్టర్ డి యాలాద్రి

**మీడియా టుడే, జూలై/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువన్‌గిరి జిల్లా ఆలేరు మండలం బుధవారం రోజు జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్ సూచనల మేరకు ఆలేరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి యాలాద్రి సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమాలు, ద్విచక్ర, త్రిచక్ర మరియు నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు వాహనదారులు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ఫలితాలను అందించారు. మోటారు వాహన నియమాలకు సంబంధించిన సూచనలు మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించడంపైన పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ డి యాలాద్రి,ఎస్సై, ఎఎస్సై,పోలీసులు, వాహన దారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కుమార్తె మృతిని తట్టుకోలేక వ్యక్తి మృతి

**భైంసా జూలై 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

భైంసా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టిగల్లిలో లక్ష్మణ్ సూరిడా (60) అనే వ్యక్తి బుధవారం తన ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.ఎస్సై నాగభూషణ్ వివరాల ప్రకారం, రెండు నెలల క్రితం గర్భధారణ సమయంలో తన రెండవ కుమార్తె యోగిత మృతి చెందడంతో లక్ష్మణ్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిసింది. అనంతరం ఆయన మద్యానికి అలవాటు పడ్డాడని సమాచారం.బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందగా, సమాచారం అందుకున్న భైంస టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సి ఓ ఏ ఏ జిల్లా నూతన అధ్యక్షులు ఎం రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక

## కంప్యూటర్ ఆపరేటర్ అకౌంట్ అసిస్టెంట్ జిల్లాస్థాయి నూతన కార్యవర్గం ఎన్నిక"




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 15 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వి బి జి ఆర్ ఏ ఎం జి కంప్యూటర్ ఆపరేటర్స్ అకౌంట్ అసిస్టెంట్స్‌యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో సి ఓఅండ్ ఏ ఏ జిల్లా స్థాయి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎం.రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి. షఫీయొద్దీన్, అడ్వైజర్ గా పి నాగరాజు,ఉపాధ్యక్షులుగా పి నవీన్ కుమార్, కె .శ్వేత, ఏ. దేవేందర్ రలను, జాయింట్ సెక్రటరీలుగా ఏ.దివ్య, జె. రాజు, జి. రఘుపతి గారలను, ట్రెజరర్ గా ఎస్. శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన ఏం. రాజేందర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా విబి జిఆర్ఏఎంజి కంప్యూటర్ ఆపరేటర్ గార్ల సమస్యలను జిల్లా స్థాయిలో పై స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయగలనని,అదేవిధంగా రాష్ట్రస్థాయిలో కూడా మన సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.

# తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా ఆచార్య భట్టు రమేష్

**చిలుకూరు :-జులై 15(మీడియా టుడే )**



చిలుకూరు మండలం జానకి నగర్ తండాకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, సీనియర్ అధ్యాపకులు ఆచార్య భట్టు రమేష్ ప్రతిష్టాత్మక తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రాణా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన బుధవారం హైదరాబాద్ లోని అకాడమీ కార్యాలయంలో విధుల్లో చేరారు. తెలుగు భాషా పరిరక్షణ, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక భూమిక పోషించే తెలుగు అకాడమీ సారథ్య బాధ్యతలను ఆచార్య భట్టు రమేష్ కు అప్పగించడంపట్ల చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణతో పాటు గ్రామస్తులు, యువకులు,గిరిజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.?ఆచార్య భట్టు రమేష్ కు ఉన్నత విద్యా రంగంలో మూడు దశాబ్దాలకు పైగా బోధనానుభవం ఉంది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో రెండు పర్యాయాలు రిజిస్ట్రార్‌గా అత్యుత్తమ సేవలందించారు. వీటితో పాటు జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతిగా, గిరిజన అధ్యయన శాఖ అధిపతిగా, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడిగా పలు కీలక బాధ్యతలను నిర్వర్తించారు. ?గిరిజన సామాజిక నేపథ్యం నుండి వచ్చిన ఆచార్య రమేష్ జానపద, గిరిజన సంస్కృతుల పరిరక్షణకు విశేష కృషి చేశారు. సమాజ శ్రేయస్సు కోరి వివిధ పబ్లిక్ కమిటీల్లో భాగస్వామ్యం వహించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాలంలో పీపుల్స్ వార్ గ్రూప్, జనశక్తి వంటి పార్టీలతో జరిపిన శాంతి చర్చలలో మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర స్థాయి మద్యపాన నిషేధ సలహా కమిటీ సభ్యుడిగా , గిరిజన భూ రక్షణ చట్టాల పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. వరంగల్ జిల్లాలో గుడుంబా బాధితులైన 200 పైగా గ్రామాల్లోని యువ గిరిజన వితంతువుల సమస్యలపై విస్తృత ప్రచారం నిర్వహించి, వారి పునరావాసం కోసం జిల్లా కలెక్టర్ సహాయంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. అలాగే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై పని చేసి నివేదికలను అందించి వారి అభివృద్ధికి కృషి చేశారు.ఆయన విద్యా సేవలను గుర్తిస్తూ 2014 లో తెలంగాణ ప్రభుత్వం నుండి 'రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు'ను,అలాగే గిరిజన సాహిత్యం, జానపద కళల రంగంలో ఆయన చేసిన కృషికి గాను 2017లో 'డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు'ను పొందారు. ?ఈ సందర్భంగా ఆచార్య భట్టు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా తెలుగు భాషా వికాసానికి, పాఠ్యపుస్తకాల ప్రచురణకు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర

**జగిత్యాల మీడియా టుడే- జూలై 15**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎలుక భావివాడలో బుధవారం గంగపుత్రుల ఆధ్వర్యంలో బోనాల పండుగ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనం నెత్తినెత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. యువతులు , యువకులు డిజే చప్పులతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వేడుకల్లో పాల్గొని గంగపుత్ర సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళలు గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, నాయకులు రాజన్న ,నరేష్, రజనీకాంత్ ,వెంకటి,శంకర్ ,దేవేందర్, కిరణ్ తదితరులు ఉన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103